

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 316 | పేజీలు 15 | వెల 4/- | శుక్రవారం 7 నవంబర్ 2025


# వన్ విజన్.. వన్ డైరెక్షన్

*- ఇదే నూతన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మార్గదర్శకం: సీఎం*

- సమాచార క్రోడీకరణతో మెరుగైన పాలన
- ప్రభుత్వ సేవలకు రేటింగ్‌లు.. నాణ్యతే ప్రామాణికం
- ఆన్‌లైన్ సేవల ద్వారా కార్యాలయాల చుట్టూ తిరిగే బాధలు తప్పిద్దాం
- కలిసి పని చేద్దాం... కలిసి విజయం సాధిద్దాం
- టెక్నాలజీ వినియోగంతో ఖర్చులు తగ్గించి ఫలితాలు పెంచుదాం
- ఫైళ్ల క్లియరెన్స్‌లో జాప్యం కాదు.. సమర్థతే ప్రభుత్వ గుర్తింపు
- సింగిల్ టీమ్, సింగిల్ థీమ్, సింగిల్ డైరెక్షన్.. ఇదే స్మార్ట్ గవర్నెన్స్
- డేటా ఆధారిత పాలనాపై సదస్సులో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



"వన్ విజన్.. వన్ డైరెక్షన్"... ఇదే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కొత్త యుగానికి నాంది! డేటా ఆధారిత పాలనతో వేగం, పారదర్శకత, సమర్థతను సమన్వయం చేస్తూ – ప్రజల సంతోషాన్ని పాలన యొక్క కేంద్ర బిందువుగా మలుస్తోంది. టెక్నాలజీ శక్తిని ఉపయోగించి నిర్ణయాలను వేగవంతం చేస్తూ, ప్రతీ సేవను ప్రజల దాకా సులభంగా చేరవేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. గ్రామ సచివాలయం నుంచి రాష్ట్ర సచివాలయం వరకు ప్రతి ఉద్యోగి, ప్రతి అధికారి, ప్రతి మంత్రి – ఒకే దిశలో, ఒకే దృక్పథంతో పనిచేయాలి. బాధ్యతతో కూడిన నిర్ణయాలు, డేటా ఆధారిత విశ్లేషణ, ప్రజా కేంద్రిత ప్రణాళికలు – ఇవే నూతన పాలనకు పునాదులు. ఇది కేవలం పరిపాలనా మార్పు కాదు, ఇది పనితీరు విప్లవం. ప్రతి ఫైలు వేగంగా క్లియర్ అవ్వాలి, ప్రతి సేవ నాణ్యతతో అందాలి, ప్రతి శాఖ ఫలితాలతో మెరుగుపడాలి. ప్రజలతో కలిసి నడవడం, ప్రజల కోసం ఆలోచించడం, ప్రజలతోనే విజయం సాధించడం.. అదే సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దిశా నిర్దేశం.

## నాడు, నేడు, ఎప్పుడూ..
# కార్యకర్తలకు అండగా నిలిచేది టీడీపీ





- మాలేపాటి సుబ్బానాయుడు, భానుచందర్ చిత్రపటాలకు నివాళి
- కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి
- క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు సుబ్బానాయుడు: లోకేష్
- సుబ్బానాయుడు కుటుంబాన్ని రాజకీయంగా పైకి తీసుకువస్తామని హామీ
- సుబ్బానాయుడు చేసిన సేవలను నేతలు స్మరించారు
- కార్యకర్తల సంక్షేమం కోసం రూ.135 కోట్లు ఖర్చు.. టీడీపీ ప్రత్యేకత
- దగదర్తి పర్యటనలో లోకేష్‌కు ఘన స్వాగతం

# నంద్యాల జిల్లా వాసులకు రైల్వే శాఖ శుభవార్త

**- నంద్యాల మీదుగా శబరిమలకు 10 స్పెషల్ రైళ్లు.**

**- అయ్యప్ప స్వామి భక్తులకు కేంద్ర రైల్వే శాఖ ప్రత్యేక సౌకర్యం**

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర రైల్వే మంత్రికి కృతజ్ఞతలు**

**నంద్యాల, నవంబర్ 6(ఎల్లో సింగం):**



నంద్యాల అయ్యప్ప స్వామి భక్తులకు, జిల్లా వాసులకు దక్షిణ మధ్య రైల్వే శాఖ శుభవార్త చెప్పిందని, నంద్యాల మీదుగా కేరళలోని శబరిమలైకి10 స్పెషల్ ట్రైన్లు దక్షిణ మధ్య రైల్వేశాఖ ఏర్పాట్లు చేసినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి గురువారం తెలిపారు. తన విన్నపం మేరకు మచిలీపట్నం నుండి కొల్లంకు 5 స్పెషల్ రైళ్లు, కొల్లం నుండి నంద్యాల వైపు 5 స్పెషల్ ట్రెయిన్లు నడిపేందుకు కేంద్ర రైల్వే శాఖ అధికారులు అంగీకారం తెలిపినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.

నంద్యాల నుండి బనగానపల్లి మీదుగా డిసెంబర్, జనవరి నెలలో ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయని, నంద్యాల పార్లమెంటు పరిధిలోని అన్ని చోట్ల భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించాలనీ అయ్యప్ప భక్తులు ఈ రైళ్ల సేవలను ఉపయోగించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. రైలు నెంబర్ 07103 మచిలీపట్నం– కొల్లం ప్రతి శుక్రవారం డిసెంబర్ నెలలోని 5,12,19, జనవరి 9,16 తేదీలలో మచిలీపట్నం నుండి బయలుదేరి నంద్యాలకు రాత్రి 8:40 కు కొల్లం కు బయలుదేరుతుందని, రైలు నెంబర్ 07104 డిసెంబర్ 7,14,21 జనవరి 11,18 తేదీలలో ప్రతి ఆదివారం కొల్లం నుండి ఉదయం 2:30 కు బయలుదేరి మరుసటి రోజున నంద్యాలకు ఉదయం 3:20 కు చేరుకుంటుందని ఆమె అన్నారు. అయ్యప్ప స్వామి భక్తులకు, జిల్లా ప్రజలకు నంద్యాల పార్లమెంట్ లో ఏర్పాటు చేసిన ఈ 10 స్పెషల్ రైళ్లకు కేంద్ర రైల్వే అధికారులు అనుమతి ఇచ్చినందుకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ కు ధన్యవాదములు తెలిపారు.



# వన్ విజన్.. వన్ డైరెక్షన్

- ఇదే నూతన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మార్గదర్శకం!
- సమాచార క్రోడీకరణతో మెరుగైన పాలన
- ప్రభుత్వ సేవలకు రేటింగ్‌లు.. నాణ్యతే ప్రామాణికం
- ఆన్‌లైన్ సేవల ద్వారా కార్యాలయాల చుట్టూ తిరిగే బాధలు తప్పిద్దాం
- కలిసి పని చేద్దాం... కలిసి విజయం సాధిద్దాం
- టెక్నాలజీ వినియోగంతో ఖర్చులు తగ్గించి ఫలితాలు పెంచుదాం
- ఫైళ్ల క్లియరెన్స్‌లో జాప్యం కాదు.. సమర్థతే ప్రభుత్వ గుర్తింపు
- సింగిల్ టీమ్, సింగిల్ థీమ్, సింగిల్ డైరెక్షన్.. ఇదే స్మార్ట్ గవర్నెన్స్
- డేటా ఆధారిత పాలనాపై సదస్సులో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

**అమరావతి, నవంబర్ 6(ఎల్లో సింగం) :**
వన్ విజన్-వన్ డైరెక్షన్... ఇదే ప్రభుత్వ విధానమని.. దీనికి అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ దిశగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాలు విజన్ యూనిట్లుగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో డేటా ఆధారిత పాలనపై ముఖ్యమంత్రి నేతృత్వంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ఈ సదస్సుకు హాజరయ్యారు. డేటా ఆధారంగా పాలన ఏ విధంగా చేపట్టాలి..? సత్వర నిర్ణయాలు ఏ విధంగా తీసుకోవచ్చు...? డేటా ఆధారిత గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు ఏ విధంగా అందించవచ్చనే అంశాలపై సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..."దీర్ఘ, మధ్య, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలి... అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించాం. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నాను. నెలవారీ, త్రైమాసికాల వారీగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలి. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉంది. ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తాం. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నాం. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే అధికారులు, ప్రజా ప్రతినిధులకు ప్రాధాన్యత కావాలి. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థవంతంగా ఆ విభాగాన్ని వినియోగించుకోవాలి. ఇటీవల వచ్చిన తుఫాన్ సమయంలో టెక్నాలజీ వినియోగించుకుని అంతా కలిసి కట్టుగా పని చేశాం. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగాం. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారింది. గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## సమాచార సేకరణ-క్రోడీకరణతో మెరుగైన సేవలు

"ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోంది. సిటిజెన్ డేటా అంతా క్రోడీకరించాం. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలి. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ మేరకు డేటా లేక్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. దీని ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి త్వరితగతిన నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నాం. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే విశ్లేషించి... తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉంది. ముందుగా అంచనాలు వేయడం...దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం...తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం అనేది టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోంది. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బడ్జెట్ వ్యయం చేస్తున్నాం. నిధుల వ్యయం సమర్థంగా జరగాలి. ప్రస్తుతం ఇ-ఫైల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయి. అయితే ఎంత వేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రస్తుతం ఉత్పన్నం అవుతున్న ప్రశ్న. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేది. ఈ పరిస్థితి అంతా మారిపోవాలి. కేంద్రం తీసుకొచ్చిన డిజి లాకర్‌ను సమర్థంగా వినియోగించాలి. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలి. ప్రభుత్వ సేవలన్నీ ఆన్‌లైన్‌లో అందిస్తున్నప్పుడు మళ్లీ ప్రజల్ని కార్యాలయాలకు రప్పించటం ఎందుకన్నది ఆలోచించాలి. దేవాదాయశాఖ అందిస్తున్న సేవల విషయంలో భక్తులు అంతా క్షేత్రస్థాయికి వస్తారు. రెవెన్యూ సహా ఇతర శాఖల సేవలు వీలైనన్ని ఆన్ లైన్ లేదా, వాట్సప్ గవర్నెన్సు ద్వారానే అందాలి. ఆఫీసుల చుట్టూ ప్రజలు తిరిగే పరిస్థితి ఉండకూడదు. అన్ని జిల్లాల్లో ఆర్టీజీఎస్ కేంద్రాలు ఏర్పాటు అవుతాయి. ఏఐ సాయంతో పాత సమాచారాన్ని, ప్రస్తుతం ఉత్పన్నం అయ్యే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకోవాలి. ప్రజలకు అందే ప్రతీ సేవలోనూ ప్రమాణాల్ని నెలకొల్పాల్సి ఉంది. అలాగే ప్రజల నుంచి అందే ఫిర్యాదుల విషయంలోనూ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరుతున్నా. ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు సరిగ్గా వ్యవహరించాలి. ఆర్థికేతర, చట్టపరమైన ఫిర్యాదుల విషయంలో ఆలస్యం జరగటం సరికాదు. ఈ పరిస్థితి మారాలి. అలాగే జరుగుతున్న పరిణామాలు ఆధారంగా ఎప్పటికప్పుడు అలెర్ట్ అవ్వాలి... జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రమాదాలు జరిగినప్పుడు... వాటికి గల కారణాలను విశ్లేషించి... భవిష్యత్తులో అలాంటివి జరగ్గకుండా చూసుకోవాలి. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాల వల్ల చాలా ప్రాణాలు పోయాయి. కాశీబుగ్గలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉంది. ఆ మేరకు ప్రామాణికాలు రూపొందించుకుని అటువంటి తప్పిదాలు మళ్లీ జరగ్గకుండా చూసుకోవాలి. ఇన్సిడెంట్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా ఘటనలు జరక్కుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సి ఉంది."అని సీఎం అన్నారు.

## పారదర్శకత పాటించాలి... ప్రజలకు వాస్తవాలు చెప్పాలి

"గత పాలకుల వల్ల 22ఏ లాంటి వివాదాలు పెద్ద ఎత్తున తలెత్తాయి. రికార్డులు కూడా తారుమారు చేశారు. వాటిని పరిష్కరించే విషయంలో యంత్రాంగం అత్యంత భాద్యతగా వ్యవహరించాలి. అలాగే ఎక్సైజ్ శాఖలోనూ గత ప్రభుత్వంలో తీవ్రమైన అవకతవకలు జరిగాయి. వాటన్నిటినీ సరిచేస్తుంటే మళ్లీ మనపై ఆరోపణలు గుప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. ఇలాంటి అపోహల నుంచి ప్రజలకు అవగాహన కల్పించి వాస్తవాలు వివరించాలి. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలి. పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలి. టెక్నాలజీ వినియోగంతో వ్యవస్థలను స్ట్రీమ్ లైన్ చేసే ప్రయత్నం చేస్తున్నాం. గాడి తప్పిన వ్యవస్థలను దారిలో పెట్టేందుకు ఈ టెక్నాలజీని వినియోగించక తప్పదు. ప్రస్తుతం ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోంది. గత పాలనలో వ్యవస్థలు డీఫంక్ట్ అయ్యాయి. రాష్ట్రాన్ని ఇలా వదిలేయలేం. దానిని పునరుద్ధరించి అగ్రస్థానానికి తీసుకెళ్తాం. ఏపీ ఉపయోగించుకున్నంతగా టెక్నాలజీని ఏ రాష్ట్రమూ వినియోగించుకోవటం లేదు. సింగిల్ టీమ్, సింగిల్ అప్రోచ్, సింగిల్ థీమ్‌తో అంతా పనిచేద్దాం. రాష్ట్ర అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ లేదు. అధికార యంత్రాంగం అంతా బాధ్యతతో పనిచేయాల్సిందే. ఎక్కడా నిర్లక్ష్యానికి, అలసత్వానికి అవకాశం లేదు. గత పాలకులు అన్ని శాఖల పనితీరునూ దెబ్బతీశారు. వాటిని పునరుద్ధరించే విషయంలో వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం. ఈ సమయంలో అంతా టీమ్‌గా కలిసి పనిచేయాలి. అలాగే రాష్ట్రానికి పరిశ్రమలు రప్పించే చర్యలూ తీసుకుంటున్నాం. ప్రభుత్వ యంత్రాంగం అందించే నాణ్యమైన సేవలతోనే రాష్ట్రస్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది. 15 శాతం వృద్ధిరేటు దిశగా మనం అడుగులు వేస్తున్నాం. రాష్ట్రంలో బాధ్యతతో కూడిన ప్రభుత్వం ఉంది కాబట్టే గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. ప్రభుత్వ శాఖలు 100 శాతం ఆన్ లైన్ సర్వీసులను ప్రజలకు అందించాలి. పెన్షన్ పంపిణీ, ఆర్టీసీ, రేషన్ వంటి సేవల్లో మంచి పనితీరు కనపడుతోంది. కానీ పారిశుద్ధ్యం విషయంలో ఆర్టీసీ కొంత వెనకబాటులో ఉంది. కొన్ని శాఖలు తమ పనితీరును మార్చుకోవాల్సి ఉంది. మున్సిపల్, ఎలక్ట్రిసిటీ విభాగాల సేవలు మరితంగా మెరుగవ్వాలి. ఇసుక సరఫరా సేవలు మరింత మెరుగుపడాలి. రిజిస్ట్రేషన్ విభాగంలో సేవల సంతృప్తి స్థాయి 62-70 శాతానికి చేరింది. రెవెన్యూ లాంటి ప్రభుత్వ శాఖలు చేపట్టిన వివిధ కార్యక్రమాలు గడువు మేరకు పూర్తి కావాలి. ఆన్‌లైన్, వాట్సాప్ సేవలు, పీపుల్స్ టచ్ అనే అంశాలను దృష్టిలో పెట్టుకుని పని చేయాలి. ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించటమే మన లక్ష్యం. ఫైళ్ల క్లియరెన్సు విషయంలో ఇంకా కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఫైళ్ల క్లియరెన్సు కోసం రోజుల సమయాన్ని తీసుకోవటం సరికాదు. కొందరు మంత్రుల పనితీరు బాగా మెరుగుపర్చుకోవాలి. ఫైళ్లు క్లియర్ చేయటంలో ఆలస్యం జరగకూడదు. ప్రభుత్వ శాఖలు అందించే సేవలకు రేటింగ్ ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నాం."అని చంద్రబాబు చెప్పారు.

## టెక్నాలజీ వినియోగంతో ఖర్చులూ తగ్గించవచ్చు

"నీటి వనరుల విషయంలోనూ రియల్ టైమ్‌లోనే నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాం. రీఛార్జి చేయటంతో పాటు భూగర్భజలాలను పెంచుకుంటే కరవు అనే పరిస్థితే ఉండదు. ఉచిత విద్యుత్ నిమిత్తం రైతులకు రూ.9 వేల కోట్ల సబ్సిడీ ఇస్తున్నాం. భూగర్భజలాలు పెరిగితే విద్యుత్ వినియోగం తగ్గి రూ.4500 కోట్ల వ్యయం తగ్గించుకోవచ్చు. అలాగే వైద్యారోగ్య శాఖలోనూ వనరుల సమర్థ నిర్వహణ ద్వారా ప్రిడిక్టివ్ అనాలసిస్ ద్వారా వ్యయాన్ని గణనీయంగా తగ్గించుకునే అవకాశం ఉంది. అప్పుడు డేటానే మనకు అద్భుతమైన సంపదగా మారుతుంది. భూ సంబంధిత వ్యవహారాల్లో లిటిగేషన్లు పెరుగుతున్నాయి. ఉన్నతాధికారులు సైతం కోర్టుకు వెళ్లే పరిస్థితులు వస్తున్నాయి. ఏఐ వాడితే జీవోల ద్వారా లిటిగేషన్లు రాకుండా నివారించవచ్చు. బాధ్యతగా పనిచేస్తూ ముందుకెళ్దాం. సీనియర్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించండి. అధ్యయనం చేసి నిర్ణయాలు తీసుకోవాలి. మొంథా తుపానులో పని చేసిన విధంగానే పరిపాలనలోనూ పనిచేయాలి. మొంథా తుఫాన్ సందర్భంగా కన్పించిన టీం స్పిరిట్ అన్ని చోట్లా కన్పించాలి. ఇదో మోడల్ గా తీసుకుని కలసి పనిచేద్దాం. టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక కూడా పనితీరు మెరుగుపర్చుకోకపోతే అది నిర్లక్ష్యమే. రాష్ట్ర అభివృద్ధి, విజన్ లక్ష్యాల సాధనలో అన్ని శాఖలూ సమన్వయంగా పనిచేయాలి. రాష్ట్ర స్థూల ఉత్పత్తిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందుకు సాగాలి. సామాజిక, శాంతిభద్రతల ఇండికేటర్లు కూడా విశ్లేషించి తగిన నిర్ణయాలు తీసుకోవాలి. డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటే మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంది. ప్రజలకు అందే సేవల విషయంలో కాంట్రాక్టర్లకు సర్వీస్ స్టాండర్డ్స్ ఫిక్స్ చేయాల్సిందే. ప్రజలకు అవసరమైన నిర్ణయాలు తీసుకోకుండా మౌన ప్రేక్షకుడిలా మిగిలిపోతే సమాజానికి అన్యాయం చేస్తున్నట్టే"అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అధికారులు టెక్నాలజీని తమ తమ శాఖల్లో ఏ విధంగా ఉపయోగిస్తున్నామనే విషయాన్ని ఈ సమావేశంలో ప్రస్తావించారు. టెక్నాలజీని వినియోగించుకుని... విశ్లేషణలు చేసుకోవడం ద్వారా జీఎస్టీ వసూళ్లు గణనీయంగా పెరిగాయని అధికారులు వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ఎగవేతలు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నమని వెల్లడించారు. ఇక ఈ-వేబిల్స్ ద్వారా ఎక్కడా ఎగవేతలు లేకుండా చూస్తున్నామని... రెవెన్యూ లాస్ లేకుండా సీసీ కెమెరాలు వినియోగిస్తున్నామని చెప్పారు. గడచిన 25 రోజులుగా సురక్షా యాప్ స్కాన్ చేస్తూ మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఇప్పటి వరకూ ఒక్క నకిలీ బాటిల్ కూడా లభ్యం కాలేదని చెప్పారు. మద్యం కొనుగోళ్లు చేసే సమయంలో యాప్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకోవాలనే అంశాన్ని మరింతగా ప్రచారం చేస్తామని అధికారులు సీఎంకు వివరించారు. మైనింగ్ ఆదాయం మరింతగా వృద్ధి చేసుకునే విషయంలో టెక్నాలజీని అనుసంధానిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు.



## నాడు, నేడూ, ఎప్పుడూ..

# కార్యకర్తలకు అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీ

- మాలేపాటి సుబ్బానాయుడు, భానుచందర్ చిత్రపటాలకు నివాళులు అర్పించిన మంత్రి లోకేష్
- కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి
- క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు సుబ్బానాయుడు: లోకేష్
- సుబ్బానాయుడు కుటుంబాన్ని రాజకీయంగా పైకి తీసుకువస్తామని హామీ
- సుబ్బానాయుడు చేసిన సేవలను నేతలు స్మరించారు
- కార్యకర్తల సంక్షేమం కోసం రూ.135 కోట్లు ఖర్చు.. టీడీపీ ప్రత్యేకత
- దగదర్తి పర్యటనలో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం







**దగదర్తి, నవంబర్ 6(ఎల్లో సింగం):** నాడు, నేడూ, ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీనే అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఆగ్రోస్ కార్పోరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, ఆయన సోదరుని కుమారుడు భానుచందర్ చిత్రపటాలకు పూలదండ వేసి మంత్రి నారా లోకేష్ నివాళులు అర్పించారు. సుబ్బానాయుడు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. కానీ కేవలం ఒక్క తెలుగుదేశం పార్టీకే బలమైన కార్యకర్తలు ఉన్నారు. ఆ పసుపు జెండా చూస్తేనే తెలుగుదేశం కార్యకర్తలకు ఒక ఎమోషన్. మొన్నటి మహానాడులో కూడా కార్యకర్తే మా అధినేత అని ప్రకటించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. నాడు, నేడూ, ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలబడేది తెలుగుదేశం పార్టీ. 2014లో కార్యకర్తల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధి ఏర్పాటుచేశాం. ఇప్పటికే కార్యకర్తల సంక్షేమం కోసం రూ.135 కోట్లు ఖర్చుచేయడం జరిగింది. అంతేకాకుండా గతంలో ఫ్యాక్షన్ దాడుల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్‌లో ఓ మోడల్ స్కూల్ ఏర్పాటుచేసి కార్పోరేట్ విద్య అందిస్తున్నాం. అందులో చదువుకున్న వారు ప్రయోజకులుగా మారారు. నా యువగళం పాదయాత్రలో కూడా కళ్లారా చూశా. ఆనాడు ప్రభాకర్ అన్నను వారి పిల్లల ముందే నరికి చంపితే.. పిల్లలను పార్టీ చదివించింది. వారు డెలాయిట్‌లో, యాక్సెంచర్ కంపెనీల్లో పనిచేసే పరిస్థితి.

### క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు మాలేపాటి సుబ్బానాయుడు

సుబ్బానాయుడు అన్న ఈ రోజు మన మధ్య లేరు. మనం ఆయన్ను కోల్పోయాం. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు సుబ్బానాయుడు. నేను ప్రత్యక్ష రాజకీయాల్లోకి 2013లో వచ్చాను. సుబ్బానాయుడు నాకు దగ్గరగా ఉండేవారు. ఆయనతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఎప్పుడూ నవ్వుతూ మాట్లాడుకునే వాళ్లం. మొన్న కేబినెట్ మీటింగ్ లో ఉన్నప్పుడు సుబ్బానాయుడు అన్నకు బ్రెయిన్ స్టోక్ వచ్చిందని, ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారని సమాచారం తెలిసిన వెంటనే వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించాను. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు చెప్పాను. ఆయన్ను కోల్పోవడం చాలా బాధాకరం. అది చూసి భానుని కూడా తెలుగుదేశం పార్టీ కోల్పోవడం చాలా బాధాకరం. రాష్ట్రంలో, నియోజకవర్గంలో బలమైన నాయకుడిని కోల్పోయాం. మండల పార్టీ అధ్యక్షుడిగా, పార్టీ ఉపాధ్యక్షుడిగా, ఆగ్రోస్ కార్పోరేషన్ ఛైర్మన్ గా పార్టీకి, ప్రజలకు అనేక సేవలు అందించారు. 2019 నుంచి 2024 వరకు ఇఆనాటి పాలకులపై పెద్దఎత్తున పోరాటం చేశారు. అందులో నన్ను కూడా భాగస్వామిగా చేశారు. దారి విషయంలో ఆనాడు టీడీపీ కార్యకర్త కరుణాకర్ కుటుంబాన్ని వైసీపీ నేతలు వేధింపులకు గురిచేసినప్పుడు ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. ఆనాడు సుబ్బానాయుడు నాయకత్వంలో మేమందరం ఆ కుటుంబానికి అండగా నిలిచాం. ఎవరి దగ్గర భూమి పత్రాలు తాకట్టుపెట్టించారో దానిని సుబ్బానాయుడు సొంత నిధులతో విడిపించారు. తర్వాత చంద్రబాబునాయుడు నియోజకవర్గానికి ఎప్పుడు వచ్చినా, ఏ కార్యక్రమం చేసినా పెద్దఎత్తున జయప్రదం చేసేందుకు ఒక ఇంఛార్జ్‌గా ఆయన చాలా కష్టపడ్డారు. నేను యువగళం పాదయాత్రలో నియోజకవర్గానికి వచ్చినప్పుడు నాతో ఐదు రోజులు.. మూడు పూటలా నాతోనే ఉన్నారు. నియోజకవర్గ, జిల్లా సమస్యలపై మేం చర్చించాం. జిల్లాలో ఎక్కడ పాదయాత్ర చేసినా నాతో కలిసి నడిచారు. పది రోజులకు ఒకసారి వచ్చి పాదయాత్ర ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకునేవారు.

### సుబ్బానాయుడు కుటుంబానికి అండగా నిలిచి రాజకీయంగా పైకి తీసుకువస్తాం

ఇది మాకో పరీక్ష, కుటుంబానికో పరీక్ష. మాకు దేవుడు జయించే శక్తి ఇచ్చాడు. సుబ్బానాయుడు గారి కుటుంబానికి అండగా నిలబడటమే కాదు.. కుటుంబాన్ని రాజకీయంగా పైకి తీసుకువచ్చే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నా బాధ్యతలు నిర్వర్తిస్తా. కొంతమంది కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు. కించపరిచే విధంగా పోస్టులు పెడుతున్నారు. అన్నీ గమనిస్తున్నాం. దీనివెనుక ఎవరున్నా కఠిన చర్యలు తీసుకుంటాం. కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. కుటుంబానికి అండగా నిలబడతాం. రాజకీయంగా పైకి తీసుకువచ్చే బాధ్యత వ్యక్తిగతంగా తాను తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, నెలవల విజయశ్రీ, పాశం సునీల్ కుమార్, ఎమ్మెల్సీలు బీద రవిచంద్రయాదవ్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మన్ పెల్లకూరు శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కావలి పర్యటనకు బయలుదేరిన మంత్రి నారా లోకేష్ కు పార్టీ నాయకులు, కార్యకర్తలు అడుగడుగునా స్వాగతం పలికారు.





# ఉల్లి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

◆ఉల్లి రైతులు నష్టపోకూడదనే సంకల్పంతో సీఎం చంద్రబాబు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు

◆కేవలం మార్కెట్ జోక్యం ద్వారా ఉల్లి కొనుగోలు ఒక్కటే రైతుల్ని ఆదుకోలేదని హెక్టార్ కి 50000 ప్రకటించారు

◆ఉల్లి రైతులు ధైర్యంగా ఉండాలి%% ప్రభుత్వం మీ వెంటే, మీ పక్షానే నిలుస్తోంది

◆వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా

అమరావతి, ఎల్లో సింగం

రాష్ట్రంలోని ఉల్లి రైతులు ఆధైర్యపడాల్సిన అవసరం లేదని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం పక్కా చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఉల్లి ధరలు పతనమైనప్పుడు రైతులు పడిన శ్రమ వృథా కాకుండా ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా ఉల్లిని కొనుగోలు చేసింది. రాష్ట్రంలోని ఉల్లి రైతులు ఏ విధంగానూ నష్టపోకుండా రక్షించాలనే భావనతో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారని, ఒక క్వింటాకు ?1200 పెట్టి మార్కెటింగ్ శాఖ మరియు మార్క్‌ఫెడ్ ద్వారా కర్నూలు మార్కెట్‌లో సుమారు 18 కోట్ల విలువ గల ఉల్లిని ప్రభుత్వం సేకరించిందని, ఇప్పటికే 10 కోట్ల నగదును రైతుల ఖాతాలలో జమ చేసామని, మిగిలిన 8 కోట్లను అతి త్వరలోనే రైతులకు అందచేయనున్నట్లు మంత్రి తెలిపారు. కేవలం మార్కెట్ జోక్యం ద్వారా ఉల్లి కొనుగోలు ఒక్కటే రైతులుని ఆదుకోలేదని సీఎం చంద్రబాబు గ్రహించి గతంలో ఏ ప్రభుత్వం తీసుకోనటువంటి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని ప్రతి హెక్టారుకు 50 వేలు అందచేయాలని నిర్ణయించారని, దీనితో వేలాది మంది ముఖ్యంగా కర్నూలు ,కడప రైతులు పంట పాడై భారీ నష్టాల బారిన పడకుండా ప్రభుత్వం ముందుగానే చర్యలు తీసుకుందని వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా, ఉల్లి రైతులకు హెక్టార్‌కు ?50,000 చొప్పున నష్టపరిహారం అందించేందుకు తీసుకున్న నిర్ణయం రైతుకు నిజమైన అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో కర్నూలు జిల్లాలో 15232 హెక్టార్లలో, 23316 మంది రైతులకు 76.16 కోట్లు, కడప జిల్లాలో 5681 హెక్టార్లలో, 6400 మంది రైతులకు 28.41 కోట్లు మొత్తంగా 20,913 హెక్టార్లలో, 29,716 మంది రైతులకు ?104.57 కోట్ల రూపాయల లబ్ధి పొందబోతున్నారని, త్వరలోనే డబ్బులను రైతులకు అందచేసేందుకుచర్యలు తీసుకుంటా మని మంత్రి హామీ ఇచ్చారు. రైతుల ప్రయోజనాలే తమ ప్రభుత్వానికి ప్రాధాన్యమని, ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉల్లి పంటకు సంబంధించిన సమస్యలను ఆయా జిల్లాలో ప్రత్యేకంగా మానిటర్ చేయడానికి ప్రక్రియ మొదలు పెట్టామని అన్నారు. వాతావరణ మార్పులు, అనుకోని మార్కెట్ పరిస్థితులు వచ్చినా కూడా ప్రభుత్వం రైతు పక్షానే నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఉల్లి రైతులు ధైర్యంగా ఉండాలి. మీ సమస్యలు మా సమస్యలే. పంటకు తగిన రక్షణ, సరైన ధర కల్పించేందుకు ప్రభుత్వం మీతో ఉంది అని మంత్రి అచ్చెన్నాయుడుహామీ ఇచ్చారు. 2020లో వైసీపీ ప్రభుత్వం ఉల్లి ధర పడిపోయినప్పుడు కేవలం క్వింటాకు ?770 మద్దతు ధర ప్రకటించి రైతులు దగ్గర ఉల్లి కొనుగోలు చేయకుండా మోసం చేశారు అని మంత్రి విమర్శించారు. జగన్ హయాంలో మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 129 మంది రైతుల నుండి 970 మెట్రిక్ టన్నుల ఉల్లిని మాత్రమే కొనుగోలు చేసి, రైతులకు కేవలం ?75 లక్షలు మాత్రమే చెల్లించారని ఆయన తీవ్రమైన విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం క్వింటాకు 770 రూపాయలు నిర్ణయఇస్తే , రైతుల శ్రేయస్సు కోసం సీఎం చంద్రబాబు ప్రత్యేక నిర్ణయంతో క్వింటాకు ?1200 పెట్టి మార్క్‌ఫెడ్ ద్వారా భారీగా కొనుగోలు జరిపించారని అది సరిపోదని హెక్టార్ కి రూ.50,000 సహాయంగా ఇస్తున్నాము అని మంత్రి గుర్తుచేశారు.



## మహిళా ఐక్య వేదిక కార్యవర్గ సమావేశం

### ముఖ్య అతిధిగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి.

### రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి

ఉమ్మడి కర్నూలు జిల్లా ఎల్లో సింగం

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండల కార్యవర్గ సమావేశాన్ని ఎమ్మిగనూరు మండల అధ్యక్షురాలు ఈరమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మరియు రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి మాట్లాడుతూ కమిటీ సభ్యులు అందరూ కలిసికట్టుగా శ్రమించి మహిళా ఐక్య వేదికను మరింత బలోపేతం చేయాలని కార్యవర్గ సభ్యులను కోరారు. మండలంలో మహిళా ఐక్య వేదిక గ్రామ కమిటీ నిర్మాణాలు చేపట్టాలని, ఆమె కమిటీ సభ్యులకు తెలిపారు. మహిళలు ఆత్మగౌరవం, హక్కులకై నిరంతరం పోరాడాల్సిన పరిస్థితి ప్రస్తుత సమాజంలో ఉందని ఆమె అన్నారు. మహిళలపై జరుగుతున్న



అత్యాచారాలకు, హత్యలకు, దాడులకు, వ్యతిరేకంగా మహిళలంతా ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె మహిళా ఐక్య వేదిక కార్యవర్గానికి పిలుపునిచ్చారు.కమిటీ సభ్యులు నిబద్ధత కలిగి సంఘ కార్యక్రమాలను నిర్వహించేలా వారికి పలు సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ సభ్యులు ఎలిశమ్మ,సుశీల,రంగమ్మ పాల్గొన్నారు.

## మన డబ్బులు - మన లెక్కలు సంబంధించి శిక్షణ కార్యక్రమం


వంగర రాజాం ఎల్లో సింగం

మండలంలో గ్రామ సంఘాల ద్వారా గుర్తించిన నారీలకు వంగర ఐకెపి భవనములో మన డబ్బులు మన లెక్కలకు సంబంధించి శిక్షణ కార్యక్రమాన్ని గురువారంనిర్వహించారు. ఈ శిక్షణ కు వెలుగు అదనపు పథక సంచాలకులు డాక్టర్ డి. రత్కర్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఏ. చిరంజీవి, స్త్రీ నిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వై.చిట్టిబాబు పాల్గొన్నిస్వయం సహాయక సంఘ సభ్యులు తన లెక్కలు తాను చూసుకొనేందుకు మన డబ్బులు - మన లెక్కలు యాప్ ఉపయోగపడుతుందిఅని వారన్నారు.ప్రతీ 10 సంఘాలకు ఒక ఈ నారీ ను 10 వ తరగతి పాస్ అయి యాండ్రాయిడ్



మొబైల్ ఉన్న వారిని ఎంపిక చేసుకోవడం జరిగినదని వారు.తెలిపారు.ఈ నారీ ల ద్వారా వారికి కేటాయించిన 10 సంఘాల సభ్యులకు యాప్ డౌన్లోడ్ చేసుకోవడం, వారి లెక్కలు వారు చూసుకొనే విధానం పై అవగాహన కల్పించి ఆ సంఘాలకు బుక్ కీపింగ్ కూడా చేయడం జరుగుతుంది అన్నారు. ఇందుకు గాను ఒక్కొక్క సంఘం నెలకు 100/- లు సర్వీస్ చార్జీలు క్రింద చెల్లించాలని వారన్నారు.మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమం వలన వారి యొక్క పొదుపు మరియు అప్పులు కట్టే విధానం, వారి యొక్క నిల్వలు, వాయిదాలు సంఖ్య మరియు బకాయి మొదలగు విషయాలపై తెలుసుకోవచ్చు. చదువు లేనటువంటి సభ్యులు మైక్ ఆప్షన్ ద్వారా ఈ వివరాలు తెలుసుకోవచ్చు అని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం లో మండల సమాఖ్య అధ్యక్షురాలు బి.రామలక్ష్మి స్త్రీ నిధి మేనేజర్ వి. సుధాకర్ పాల్గొన్నారు.

## డాక్టర్ సంపత్ బెనర్జీ శ్రీ రమ్య వివాహ వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ విప్



కంచికచర్ల ఎల్లో సింగం రిపోర్టార్

ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఏరియా హాస్పిటల్ లో డాక్టర్ గా పనిచేస్తున్న పులి సంపత్ బెనర్జీ వివాహ వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య తదుపరి కూటమి నేతలతో కలిసి సంపత్ బెనర్జీ శ్రీ రమ్య దంపతులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో కంచికచర్ల వ్యవసాయ చైర్మన్ కోగంటి బాబు ఏరియా హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు తెదేపా సీనియర్ నాయకుడు కొండూరు వెంకట్రావు

## పెసరమల్లి కోట వారి వివాహ వేడుకకు హాజరైన ప్రభుత్వ విప్



నందిగామ : ఎల్లో సింగం రిపోర్టార్

నందిగామ మండలం రాఘవపురం గ్రామం సిఎస్ఐ చర్చి నందు కూటమినేతలతో కలసి పెసరమల్లి కోట వారి వివాహ వేడుకకు హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పత్తి రైతుల ఇబ్బందులు నివారించాలంటూ కేంద్రాన్ని కోరిన మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి, ఎల్లో సింగం

రాష్ట్రంలోని పత్తి రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని, వ్యవసాయ, సహకార, పశు సంవర్ధక, మార్కెటింగ్, పాల మరియు మత్స్య శాఖల మంత్రి శ్రీ కింజరపు అచ్చెన్నాయుడు గారు కేంద్ర టెక్స్టైల్ మంత్రివర్యులు శ్రీ గిరిరాజ్ సింగ్ గారికి లేఖ రాశారు. 2025–26 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు జరగగా, సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉందని తెలిపారు. అయితే మొంథా తుఫాన్ ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతినడంతో రైతులు కనీస మద్దతు ధర (MSP) కంటే తక్కువ ధరలకు పత్తిని విక్రయించాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సీఎం యాప్ (CM APP) మరియు ఆధార్ ఆధారిత ఈ-పంట వ్యవస్థ ద్వారా పత్తి కొనుగోళ్లు పూర్తిగా డిజిటలైజ్ చేయబడిన విధానంలో నిర్వహిస్తున్నదని. అయితే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాపాస్ కిసాన్ యాప్ (%Kapas Kisan App%) ను రాష్ట్ర సీఎం యాప్ (CM APP) తో అనుసంధానం చేసిన తర్వాత కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తి రైతులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రైతుల సౌకర్యం కోసం పలు చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరిన మంత్రి అచ్చెన్నాయుడుకాపాస్ కిసాన్ యాప్ (Kapas Kisan App) నుండి సీఎం యాప్ (CM APP కు రైతు వివరాలు రియల్ టైమ్‌లో సమన్వయం అయ్యేలా చేయాలి.రైతులు తమ సమీప జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో పత్తి విక్రయించుకునే విధంగా మ్యాపింగ్ చేయాలి.
L1, L2, L%3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి.కాపాస్ కిసాన్ యాప్ (Kapas Kisan App) కోసం గుంటూరులో ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని నియమించాలి.
వాతావరణ పరిస్థితుల కారణంగా తేమ శాతం 12 నుండి 18% వరకు ఉన్న పత్తిని కూడా అనుపాత తగ్గింపులతో కొనుగోలు చేయాలి.
వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని కూడా తగిన ధర తగ్గింపులతో కొనుగోలు చేయాలి ఈ చర్యలు రైతులలో ఏర్పడిన అసంతృప్తిని తగ్గించి, పత్తి రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తాయని, సహజ విపత్తుతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కేంద్రం తక్షణ సహకారం అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు కేంద్ర మంత్రిని విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు ఎంపికైన కృష్ణా జట్లు



గన్నవరం, ఎల్లో సింగం

గన్నవరం బాలికల ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య యోగ అండర్ 14, 17 బాల, బాలికల ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనే కృష్ణా జిల్లా జట్లను ఎంపిక చేసినట్లు జిల్లా కార్యదర్శి జి రాంబాబు గురువారం నాడు పత్రికలకు తెలిపారు.అండర్ 14 బాలికలు విభాగంలో జె. హారిక (ఏ.పి.ఆర్.ఎస్ ముసునూరు), పి. పోషితా (విజయవాడ), టి సాయి దుర్గ సాత్విక (విజయవాడ), యం. పూజ్య శ్రీతా (విజయవాడ ), ఆర్. కౌశిక (విజయవాడ) మరియు అండర్ 14 బాలురు విభాగంలో సి. హెచ్. సురేంద్ర బాబు (హీల్ తోటపల్లి ), కే. లోకేష్ (విజయవాడ), యన్. చరణ్ దిలీప్ (విజయవాడ), జె. జగదీష్ (విజయవాడ), పి. నవనీత్ (గుడివాడ), బి. సాత్విక్ (జడ్.పి.స్కూల్ కేసరపల్లి) ఎంపికైనారు. అండర్ 17 బాలికలు విభాగంలో యం. నవ్య శ్రీ (జడ్.బాలికలు గన్నవరం ), పి. గీతిక (విజయవాడ), జి. లోహిత (ఏ. పి. ఆర్. యస్. ముసునూరు), సి. హెచ్. దీపిక (ఏ. పి. ఆర్. ఎస్ ముసునూరు ), యల్. అను (ఏ. పి. ఆర్. యస్. ముసునూరు ), కే. తాప్సీ (ఏ. పి. ఆర్. యస్. ముసునూరు) మరియు అండర్ 17 బాలుర విభాగంలో కే. గణేష్ (విజయవాడ), కే. గణేష్ (విజయవాడ), జి. జీవన్ నాయక్ (మచిలీపట్నం), బి శ్యామ్ ప్రసాద్ (ఏ. పి. ఆర్. మచిలీపట్నం), టి ఎబినేజర్ (యస్. ఆర్. ఆర్. బాలురు నూజవీడు), వి. కీర్తన సాయి (నూజవీడు)ఎంపికైనారు. ఈ నెల 23, 24 తేదీలలో బాపట్లలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో కృష్ణా జట్లు పాల్గొంటాయాని రాంబాబు తెలిపారు. ఎంపికలను పూర్ణ చంద్ర రావు, శిరీష మల్లేశ్వరావు, సుశీల నిర్వహించగా గన్నవరం బాలికల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పార్వతి ప్రారంభించారు. గన్నవరం నియోజక వర్గ క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు హాజరైనారు.

## శివశక్తి ఆధ్వర్యంలో కోజాగిరి ఉత్సవం మరియు దీపోత్సవం



బాపులపాడు, ఎల్లో సింగం

శివశక్తి ఆధ్వర్యంలో కానుమోలు గ్రామం శివాలయంలో దీపోత్సవం మరియు కోజాగిరి (వెన్నెల్లో పాలు) కార్తీక పౌర్ణమి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామసర్పంచ్ ఎనికేపల్లి సీతమ్మ, ధర్మ ప్రచారక్ యడవల్లి పాండురంగారావు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యడవల్లి పాండురంగారావు మాట్లాడుతూ హైందవ ధర్మ పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేసిన వీర మహిళలకు నీరాజనాలు తెలిపారు. శివశక్తి ఆధ్యాత్మికంగా చైతన్య వేదిక కార్యమైన మహిళ సురక్ష- గౌరవంలో భాగంగా మన కానుమోలులో పవిత్ర కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపోత్సవం మరియు కోజాగిరి (వెన్నెల్లో పాలు) హిందూ మహిళలు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన అనంతరం శివశక్తి "దశ వర్ష విజయ శంఖారావం" గురించి వివరించారు. డిసెంబర్ 14న విజయవాడలో జరగబోయే బహిరంగ సభకు అందరూ పాల్గొని ప్రతి ఒక్కరికి పేరు పేరునా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివశక్తి సభ్యులు నరసింహారావు( నర్సి), తట్టివెంకట సుబ్బారావు, నూకల నవ్యశ్రీ, దావులూరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## 13 మందికి నిత్య అన్న ప్రసాదంసరుకులు పంపిణీ



వంగర రాజాం ఎల్లో సింగం

కొప్పర వలస లో సత్య సాయి శత జయంతి ఉత్సవాలు బాగంగా గురువారం నిత్య అన్నప్రసాదం 20 మందికి, మరియు అమృత కలశం ద్వారా నిత్య అవసర సరుకులు 13 మందికి కొప్పర వలస సత్య సాయి మందిరం వద్ద తిరుపతి నవజీవన్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ కె. శ్రీధర్ ఆచార్య సహకారం తో పాటు దాతలు సహకారం తో ప్రతీ నెల మొదటి గురువారం, వికలాంగులు కు, వృద్ధులు కు, నిరు పెదలకు ఇవ్వటం జరుగుచున్నదని ఇందులోకొప్పరవలస-5, గురుకొత్తవలస-1,టిబంగారువలస -1,టిమద్దివలస -5మందికి కొండచాకరాపల్లి 1,రికిపదమూడు మందికి అమృత కలశం ప్రతీ నెల ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమం లో సాయి సేవాదళ్ సభ్యులు సాదే%శీ% వెంకటరమణ, సొంగ రాంబాబు, G. కృష్ణమ్మ ముంజి మురళి, అలజింగి శ్రీదేవి సాయిరాం భక్తులు ఈ కార్యక్రమం లో పాల్గున్నారు.

## భవ్య హెల్త్ సర్వీసెస్ యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్ 47 ఉచిత రక్త పరీక్షలు



కుప్పం (ఎల్లోసింగం)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో , ఎమ్మెల్సీ డా కంచర్ల శ్రీకాంత్ , ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం , పి కే యం ఉడా చైర్మన్ డా,సురేష్ బాబు , సూచనలతో భవ్య హెల్త్ సర్వీసెస్ వారు యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్ ద్వారా 47 ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని కుప్పం మండలం వరమనూరు గ్రామం నందు గురువారం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ ఉచిత రక్త పరీక్షా శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆశిస్తున్నాను.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ మరియు నియోజకవర్గ ఐ.టీడీపి ఉపాధ్యక్షులు ఇ.ఆర్.బి బాలాజీ,టీడీపీ ముఖ్య నాయకులు మరియ హాస్పిటల్ సిబ్బంది ఆశావర్కర్లు తదితరులు పాల్గొనడం జరిగింది .

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ఓల్లూరుఎల్లో సింగం

ఓల్లూరు చెరువుకు గండి పడడంతో నీటి వుధృతి ఎక్కువగా ఉంది .పాతపాలెం, కళత్తూరు, రాజులకండ్రిగ, కాళంగి, ఆదరం గ్రామాల కాలువలు పొంగే అవకాశం ఉంది.ఏర్లు, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయకండి,లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,మండల అధికారులను అప్రమత్తం చేయడం జరిగింది, మండల జనసేన నాయకులు కార్యకర్తలు ప్రజలకు అండగా ఉండాలని లోతట్టు ప్రాంతాల నాయకులను అప్రమత్తం చేయడం జరిగింద.డా పూరి మి ట్ల కుమారీఏపి రాష్ట్రా యస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్

## SRRకళాశాలలో జరిగే మెగా జాబ్ మేళా లో యువత పెద్దయత్తున్న పాల్గొనాలి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ, ఎల్లో సింగం

ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా నవంబర్ 7వ తారీఖున SRR& CVR Govt Degree కళాశాలలో ఉదయం 8.30 గం నుండి జరిగే మెగా జాబ్ మేళా లో విజయవాడ నగరం నుండే కాక చుట్టుపక్కల ప్రాంతాల నుండి కూడా యువత పెద్ద ఎత్తున పాల్గొని ఉపాధి పొందాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.

# రైతు పక్షానే ప్రభుత్వం ఉంటుంది

◆యూరియా వినియోగంపై రైతుల్లో అవగా హన కలిగించాలి %-%మంత్రి కొండపల్లి

◆వైద్య కళాశాలల విషయంలో పీపీ మోడల్ తో ప్రయోజనం - మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

◆35 శాతం లోపల జరిగిన పంట నష్టాన్ని కూడా పరిగణన లోకి తీసుకోవాలి- జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

◆జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం లో మెడికల్ కళాశాల , పంట నష్ట పరిహారం పై చర్చ

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- మొంథా తుపాన్ కు నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందిస్తామని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈఎన్.ఆర్.ఐ వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. తుపాన్ హెచ్చరికలు అందిన నుండే ముం దస్తు చర్యలు తీసుకొని రాష్ట్రమంతటా అప్రమత్తం చేయడం జరిగిందని, ఈ చర్యల వల్లనే తుపాన్ నష్టాలను తగ్గించగలిగామని మంత్రి పేర్కొన్నారు.ప్రభుత్వం రైతు పక్షానే ఉంటుందని,రైతు సమస్యల పై ప్రభుత్వం నుండి అన్ని రకాలుగా సహకారం ఉంటుందని అన్నారు.గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం జరిగింది. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు కొండ పల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి, మాట్లాడుతూ కురుపాం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, విజయన గరం, మన్యం జిల్లాల కలెక్టర్లు ఎస్.రాం సుం దర్ రెడ్డి, డా.ఎన్. ప్రభాకర్ రెడ్డి, విజయన గరం జేసీ సేదు మాధవన్, పార్వతీపురం సబ్ కలెక్టర్ డా.ఆర్. వైశాలి పాల్గొన్నారు. ధాన్యం సేకరణ పై జరిగిన చర్చలో భాగంగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ 35 శాతం కన్నా ఎక్కువ పం ట నష్టం జరిగితేనే నమోదు చేస్తున్నారని, అంత కన్నా తక్కువ జరిగిన వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికీ పంట కొం త మేరకు నీటిలో మునిగి ఉందని, ధాన్యం రంగు మారే అవకాశం ఉందని, వాటిని ఏ విధంగా కోనుగోలు చేస్తారో రైతులకు వివ రించాలని కోరారు.అలాగే 30 శాతం లోపల నష్టం జరిగిన వారి వివరాలను కూడా నమో దు చేసి ప్రభుత్వం దృష్టిలో పెట్టాలని, వారికీ నష్ట పరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకోవా లని కోరారు. పంట నష్టాలను నమోదు చేసేటప్పుడు భౌతికంగా పంట ను తనిఖీ చేసి న మోదు చేయాలనీ, ఎవరో చెప్పారని నమో దు చేయకూడదని తెలిపారు.వీలైతే పంట నష్ట నష్టాలను నమోదు తేదీలను పొడిగిం చాలని కోరారు.అలాగే గోనె సంచులు ప్రభు త్వం సరఫరా చేస్తుందా లేక రైతులే సమ కూర్చుకోవాలా స్పష్టంగా చెప్పాలన్నారు. జేసీ సేదు మాధవన్ స్పందిస్తూ జిల్లాకు కోటి గోనె సంచులు అవసరం అవుతాయని, ప్రస్తుతం జిల్లా స్థాయిలో 50 లక్షల వరకు స



ర్దుబాటు అవుతు న్నాయని, మిగిలిన వాటి కోసం ప్రభుత్వం స్థాయిలో చర్చ జరుగుతుం దని తెలిపారు. అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అవసరమైన కంటే ఎక్కువ మోతాదులో రైతులు యూరియా వినియోగిస్తున్నారని, యూరియా ఎక్కువ గా వినియోగించడం వలన కాన్సర్ వంటి వ్యాధులు వస్తున్నాయని, రైతులకు యూరి యా వినియోగంపై అవగాహన కలిగించాల ని తెలిపారు. ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, దీనిని రాజకీయం చేయకూడదని మంత్రి అన్నారు.అధికంగా నిల్వ చేసుకోవడం వల న జిల్లాలో యూరియా కొంత లోటు ఏర్పడి నప్పటికీ ప్రభుత్వం యూరియా సరఫరా సకాలం లో చేయడం జరిగిందని తెలిపారు. వైద్య శాఖలో చర్చ సందర్భంగా పలువురు జెడ్పీటీసీలు, ఎంపీపీ లు మాట్లాడుతూ గత ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలను మంజూ రు చేస్తే ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేటు మో డల్ కు తేవడం బాధాకరమని, పేద ప్రజల కు వైద్యం దూరం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మెడికల్ కళాశాలల్లో గత ప్రభుత్వం మంజూరు చేసిన పాలసీ ని కొనసాగించాలని, ప్రైవేటు భాగస్వామ్యం తో నష్టం జరుగుతుందని తెల్పారు.మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పందిస్తూ పీపీ అపేది లేదని,ఈ విధానం ప్రజలకు, పేదలకు ప్రయోజనమని భావించి ప్రభుత్వం ముం దుకు వెళ్తుందని అన్నారు.దీనివలన పేదల కు మెడికల్ సీట్లు పెరుగుతాయని, ఉచిత, నాణ్యమైన వైద్యం అందుతుందని తెలిపారు.ఎం.ఎస్.ఎం.ఈ మంత్రి కొండపల్లి శ్రీనివా స్ మాట్లాడుతూ విజయనగరం మెడికల్ కాలేజీ ప్రారంభం అయినప్పటికీ ఇంకనూ 600 కోట్ల రూపాయలను ఖర్చు చేయవలసి ఉందని, ఆ విధంగా అన్ని కాలేజీ లకు వేల కోట్లను ఖర్చు చేయవలసి ఉంటుందని, ఇది ప్రభుత్వానికి భారం అవుతుందని, ప్రజలకు అందించే సౌకర్యాలలో ఎటువంటి లోపం లేకుండా చూస్తామని, ప్రైవేటు పబ్లిక్ భాగస్వామ్యం అందరికీ ఆమోదయోగ్యమని పేర్కొన్నారు. కొత్త పించన్లు ఎప్పుడు ఇస్తార ని వైసీపీ నాయకులు ప్రశ్నించగా మంత్రి కొం డపల్లి మాట్లాడుతూ దరఖాస్తులను తీసుకో వడం జరుగుతోందని, దీనిపై త్వరలో నిర్ణ యం తీసుకోవడం జరుగుతుందని తెలిపా రు. భోగాపురం ఎంపీపీ మాట్లాడుతూ రావా డ పంచాయతీలో కి ఎయిర్ పోర్ట్ నుండి నీటిని పంపడంతో గ్రామంలో కాలు పెట్టలేని పరిస్థితి నెలకొందని, దీనికి పరిష్కారం కావా లని తెలుపగా జిల్లా కలెక్టర్ రాం సుందర్ రె డ్డి స్పందిస్తూ ఈ సమస్య తన దృష్టికి వ చ్చిందని, ఇరిగేషన్, రెవిన్యూ, ఎయిర్ పోర్ట్ అధికారులతో కలిసి టీం వర్క్ జరగవలసి ఉందని, త్వరలో ఈ సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. ఈ సమావేశం లో శాసన మండలి సభ్యులు డా.సురేష్ బాబు, ఎమ్మెల్యే లు అదితి గజపతి రాజు, కోళ్ళ లలిత కుమారి, లోకం నాగమాధవి, డీసీ ఎంఎస్. చైర్మన్ గొంప కృష్ణ , కాపు కార్పొరేష న్ ఛైర్పర్సన్ పాలవలస యశస్వి, పలు స మస్యల పై మాట్లాడారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సి.ఈ.ఓ సత్యనారాయణ, రెండు జిల్లాలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సీనియర్స్ రెజ్లింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

## జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
కొత్తగూడెం : ఈనెల 8,9 తేదీలు హైదరాబాదులో జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్స్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనే జిల్లా రెజ్లింగ్ జట్టును ఈరోజు కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో ఎంపిక చేసినట్టు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్ తెలిపారు.జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన 30 మంది క్రీడాకారులు ఎంపిక పోటీలలో పాల్గొనగా బరువు, వయసు, ను అనుసరించి వివిధ కేటగిరీలలో పోటీలను నిర్వహించ గా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరిగిందని కాశీ హుస్సేన్ పేర్కొన్నారు

జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులుజి

**బాలుర విభాగం:**

1)58 కేజీ విభాగం
బి.సాయి
2) 79 కేజీల విభాగము
బి.విజయ్ కుమార్
3) 86 కేజీల విభాగం
ఏ.వెంకటప్రసాద్
4) 92 కేజీల విభాగము ఎస్.వినయ్

**బాలికల విభాగం :**

1) 50 కేజీల విభాగము యు. సంధ్య
2)52 కేజీల విభాగము
ఐ .అనుప్రియ
3) 53 కేజీల విభాగము ఐ.సానియా
4) 55 కేజీల విభాగము
పి. నందిని
5) 57 కేజీల విభాగము ఎం.హర్షిత
6) 60 కేజీల విభాగము
కే.రేణుక లు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు.

సీనియర్ రెజ్లింగ్ క్రీడాకారిని మరియు కోచ్,
పీ.నిహారిక పర్యవేక్షణలో జరిగిన ఈ ఎంపిక పోటీల కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్, ఉపాధ్యక్షులు ఐ.ఆదినారాయణ, పి.డి స్వాతి, కోచ్ లు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

పెద్దాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ నిమ్మల రాజేంద్ర ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం గారు మరియు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు.వీరులపాడు మండలం పెద్దాపురం గ్రామంలో గురువారం నాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్గా నిమ్మల రాజేంద్ర ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ శ్రీ నెట్టెం రఘురాం గారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు, కూటమినేతలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు నిమ్మల రాజేంద్రను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల పక్షాన సమర్థవంతంగా, నిబద్ధతతో పనిచేయాలని ఆయనకు సూచించారు.

కడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం గారు మాట్లాడుతూ ం "కూటమి ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తోంది. అభివృద్ధి మరియు సంక్షేమం అనే రెండు కళ్ళుగా కూటమి పాలన ముందుకు సాగుతోంది. అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోంది" అని పేర్కొన్నారు.తదుపరి ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ ం "కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీలో గుర్తింపు ఉంటుంది. నిమ్మల రాజేంద్ర 2019%-%24 మధ్య వైసీపీ అరాచక పాలనలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. గ్రామంలో 44 ఓట్లు అప్పటి పాలకులు అధికారం అడ్డుపెట్టి తొలగించిన రాజేంద్ర న్యాయస్థానాలను ఆశ్రయించి ధైర్యంగా న్యాయపోరాటం చేసి తిరిగి ఆ ఓట్లను రాబట్టారని" గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య గారు పెద్దాపురం గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ, ఎనర్జీ ఎస్ నిధుల కింద వేసిన సిమెంట్ రోడ్లు, రైతుల ప్రయోజనార్థం మంజూరైన గోకులం షెడ్లు, అలాగే గ్రామంలో అనారోగ్యంతో





బాధపడుతున్న వారికి సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన విషయాలను ప్రజలకు వివరించారు.గ్రామాభివృద్ధి, రైతు సంక్షేమం, ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆమె తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలతోఅభివృద్ధి కొనసాగుతుందని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి మోడల్గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమినేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు, మహిళా సంఘ సభ్యులు మరియు పెద్దాపురం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపు

## ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జున్ రావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం ఏరియా లో అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్స్ నందు మెమొరాండం అందచేసిన ఎఐటియుసి నాయకులు,ఈ యొక్క సమావేశాల్లో కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జునరావు మాట్లాడుతూ సింగరేణిలో పేరుకుపోయిన కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కమిటీల పేరు మీద కాలయాపన చేయవద్దని యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మెడికల్ బోర్డు ఆరు నెలల నుంచి నిర్వహించకపోవడం వలన కార్మికులు అనారోగ్య కారణాల వలన ఉద్యోగం చేయలేక పోవడంతో ఆర్థికంగా కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారు, సొంత ఇంటి పథకం అమలు చేయాలని, మారుపేర్ల మీద ఉన్న విజిలెన్స్ కేసులు పరిష్కరించి వారి పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలని, అలవెన్స మీద విధిస్తున్న ఇన్కమ్ టాక్సు కోలిండియాలో మాదిరిగా యాజమాన్యమే భరించాలని కోరారు,అలాగే డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరోసారి అవకాశం కల్పించాలని, సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘంతో చర్చించకుండా 150 మస్టర్ల సర్కులర్ను వెంటనే రద్దు చేయాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షను వెంటనే నిర్వహించాలని, మెడికల్ అన్ఫిట్ అయ్యి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న కార్మికుల పిల్లలకు వెంటనే ఉద్యోగం కల్పించాలని, వీకే కోల్ మైన్ లో పర్మినెంట్ ఉద్యోగాలతోనే నడిపించాలని,ఈ యొక్క డిమాండ్లను కనుక యాజమాన్యం త్వరగా స్పందించి పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో కార్మికులందరూ ఆందోళనలకు సిద్ధంగా ఉండాలని మరియు నిరవధిక సమ్మెకు కూడా సిద్ధంగా ఉండాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. కార్మికుల డిమాండ్స్ పరిష్కరించాలని అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్స్ నందు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో,సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బ్యారర్స్, సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, హీరాలాల్, పిట్ కార్యదర్శిలు హుమాయూన్, మధుకృష్ణ, కమల్, ఏం ఆర్ కే ప్రసాద్, సురేందర్, సౌజన్య,సీనియర్ నాయకులు రాజాలపూడి సాంబమూర్తి, కుమార్, రామ్ చందర్, బండి వెంకటరమణ,కర్రు రమేష్, మెంగన్ రవి,కోటి,మురళి,గుమ్మడి మురళి,మాచర్ల శ్రీనివాస్, ఓం ప్రకాశ్, సుబ్రమణ్యం, వినయ్, లిఖిత్, గావిని నాగరాజు,రాజేష్,సురేష్,సాగర్,కృష్ణ,కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులు అంకురిత దీక్షతో పని చేయాలి

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

### టీజీ జెన్కో పవర్ డిప్లొమా ఇంజనీర్స్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షునిగా ఎన్నికైన వై. వెంకటేశ్వరరావు(వై వి).



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ : విద్యుత్ ఉద్యోగులు అంకురితదీక్షతో పని చేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర జెన్ కో పవర్ డిప్లొమా ఇంజనీర్స్ (టి జి జెన్కో) రాష్ట్ర కార్యవర్గానికి పాల్వంచకు చెందిన వై. వెంకటేశ్వరరావు వై. వి, (కేటీపీఎస్ రిటైర్డ్ ఏడీఈ) ను అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా ఎస్. సీతారాంరెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ గా ఎస్. రాంచంద్రరావు, ఉపాధ్యక్షునిగా ఎం. నాగ శ్రీనివాసరావు, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ గా ఎస్. రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్.నరేందర్ రెడ్డి, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్. సురేంద్రా చారి, కేటీపీఎస్ 7వ దశ జోనల్ సెక్రటరీగా డి. శ్యాం సుందర్ రావు ఎన్నికైన సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులను కొత్వాల శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్, అలెక్స్, చింతల చెర్వు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆరోగ్య సేవలపై సిఆర్ఎం బృందం సమీక్ష.

## జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సంతృప్తి వ్యక్తం చేసిన కేంద్ర బృందం.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం సిఆర్ఎం కామన్ రివ్యూ మిషన్ బృందం జిల్లా ఆరోగ్య కార్యకలాపాలపై సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా ఆరోగ్య వ్యవస్థ, జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ హెచ్ ఎం కింద అమలవుతున్న వివిధ కార్యక్రమాలు, వైద్య సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై విస్తృత చర్చ జరిగింది.ఈ సందర్భంగా సిఆర్ఎం బృంద సభ్యులు డా. గురిందర్ బీర్ సింగ్ అడ్వైజర్ సీపీసీ పిఎచ్సీ ఎన్ హెచ్ ఎస్ ఆర్ సి మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలు, ముఖ్యంగా మాతా%-%శిశు ఆరోగ్యం, వ్యాధి నియంత్రణ, గ్రామీణ ఆరోగ్య సేవల విస్తరణ,వైద్య సదుపాయాల మెరుగుదలపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ఆరోగ్య సిబ్బంది నిబద్ధతతో పనిచేస్తున్నారని, ఆరోగ్య సేవల నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని బృందం అభిప్రాయపడింది.సిఆర్ఎం బృందం జిల్లాలో ఐదు రోజులపాటు పర్యటించి, జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి (జీజీఎచ్ ) కొత్తగూడెం, ఎంసీఎచ్ ఈ.రామవరం, ఏరియా ఆసుపత్రి భద్రాచలం, సిహెచ్ సి చర్ల, ఇల్లందు, గుండాల, ఎస్ఎన్పురం, సుజాతనగర్, యుపిహెచ్ సి శేఖర్ బంజరా, రామవరం, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లు లచ్చుగూడెం, ముత్తాపురం, నమిడిగూడెం, ధన్బాద్, చాతకొండ, తెగడ, దానవాయిపేట తదితర ఆరోగ్య కేంద్రాలు, అలాగే టీ హబ్ కొత్తగూడెం, సెంట్రల్ మెడిసిన్ స్టోర్, క్రిటికల్ కేర్ బ్లాక్ కొత్తగూడెం కేంద్రాలను సందర్శించి ఆరోగ్య సేవలను పరిశీలించింది.బృంద సభ్యులు తమ పరిశీలన వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ రూపంలో వివరించారు. వైద్య సిబ్బందికి తరచూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పిలు సమర్థవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, సిఆర్ఎం బృందం చేసిన సూచనలను సత్వరమే అమలు చేయాలని, జిల్లా ఆరోగ్య సేవల నాణ్యతను మరింత బలోపేతం చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపు, వైద్య సేవల సులభ ప్రాప్యత, మరియు అన్ని స్థాయిల్లో సమన్వయం కలిగి కార్యక్రమాలు అమలు చేయాలని ఆయన సూచించారు.జిల్లా ఆరోగ్య సిబ్బంది కృషితో జిల్లా ఆరోగ్య వ్యవస్థ మరింత పటిష్టంగా ముందుకు సాగుతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలకు అనుగుణంగా ప్రజా ఆరోగ్య పరిరక్షణలో కొత్త ప్రమాణాలు సాధించాలన్నదే లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.సిఆర్ఎం బృందంలో, డా. బి. వెంకట శివారెడ్డి %-% అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎయిమ్స్ మంగళగిరి, డా. అజయ్ పాండే %-% అసిస్టెంట్ ప్రొఫెసర్ పీఆర్సీ లక్నో, డా. అంకిత కాంకర్య %-% అసిస్టెంట్ ప్రొఫెసర్ పిజిమర్ చండీగఢ్, డా. అనర్ సింగ్ డాకర్ %-% సీనియర్ కన్సల్టెంట్ స్వాం పాలసీ మొహఫ్వ ,డా. కల్పనా భవానియ %-% సీనియర్ కన్సల్టెంట్ పి హెచ్ ఏ సభ్యులుగా ఉన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. జయలక్ష్మి, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ సైదులు, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మధువరన్, డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ స్పందన, డాక్టర్ తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా గ్రూపు వివోఎ ల సభ్యులు నిర్వహించిన కార్తిక వన సమారాధన కార్యక్రమంలో ప్రభుత్వ విప్



నందిగామ, ఎల్లో సింగం రిపోర్టార్

నందిగామ మండలంలో పల్లగిరి గ్రామ శివారులోని మామిడి తోటలో చందర్లపాడు మండలానికి చెందిన డ్వాక్రా గ్రూపు వివో ఎ ల సభ్యులు ఘనంగా నిర్వహించిన కార్తిక వన సమారాధన మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ ం కార్తిక మాసం ఆధ్యాత్మికతకు, ప్రకృతిపట్ల కృతజ్ఞతకు ప్రతీక అని పేర్కొన్నారు. మహిళలు ఈ తరహా వనసమారాధనల ద్వారా ఐక్యతను, ఆచారాలను, సాంప్రదాయాలను కొనసాగించడం సంతోషకరమని అన్నారు. గ్రామీణ మహిళలు స్వయంసహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా, సామాజికంగా బలపడుతున్న తీరు ప్రశంసనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో చందర్లపాడు మండల పరిషత్ అధికారులు, డ్వాక్రా గ్రూపుల ప్రతినిధులు, మహిళా నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఏడుకొండలస్వామికి విన్నపం : యార్లగడ్డ



గన్నవరం,ఎల్లో సింగం

కూటమి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండేందుకు తోడుగా వుండాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కలియుగ దైవం వేంకటేశ్వరస్వామిని వేడుకున్నారు. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో యార్లగడ్డ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కూటమి పాలనలో అభివృద్ధికి ఆటంకాలు కలుగకుండా చూడాలని వెంకన్న స్వామిని కోరుకున్నట్లు యార్లగడ్డ ఒక ప్రకటనలో తెలిపారు. గన్నవరం అభివృద్ధికి తోడుగా ఉండాలని, రాష్ట్రంలో శరవేగంగా సాగుతున్న పరిశ్రమల ఏర్పాటుకు స్వామివారు అండగా ఉండాలని వేడుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పాడిపంటలు సంవృద్ధిగా పండి రైతులందరూ సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని స్వామికి మొక్కుకున్నట్లు యార్లగడ్డ తెలిపారు.

# జర్నలిస్ట్ రమేష్ బాబుకు మాతృవియోగం

## -నిమ్మరాజు పరామర్శ



గుంటూరు, ఎల్లో సింగం

పెదనందిపాడు కేంద్రంగా విశాలాంధ్ర దినపత్రికకు సుదీర్ఘకాలం విలేకరిగా పనిచేసిన ముసునూరు రమేష్ బాబుకు మాతృవియోగం సంభవించింది. గుంటూరులోని స్వగృహంలో భరతమాత సుశీల (93) బుధవారం ఉదయం కన్నుమూయగా, సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి. రమేష్ బాబు తండ్రి విశ్రాంత ఉపాధ్యాయులు వీర రాఘవయ్య (99) సరిగ్గా 6 నెలల క్రితమే పరమపదించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా రైతు సంఘం కార్యదర్శిగా పనిచేసిన రమేష్ బాబు, ప్రస్తుతం సత్తెనపల్లి నియోజకవర్గానికి సిపిఐ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. వీరి కుటుంబానికి సన్నిహితుడైన సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు గురువారం వారి నివాస గృహానికి వెళ్లి, ఆరు మాసాల్లోనే తల్లిదండ్రులను కోల్పోయి విషాదంలో వున్న రమేష్ బాబును పరామర్శించి, ఓదార్చారు.

# సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్ లో ఈనెల 12న మెగా జాబ్ మేళా

-యువత సద్వినియోగం చేసుకోవాలి
-అన్ని ప్రభుత్వ శాఖలు సహకరించాలి.
-విజయవంతంకోసం విస్తృత ప్రచారం కల్పించండి.
-హాజరుకానున్న డిప్యూటీ సీఎం భట్టి
-కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : సింగరేణి కాలరీస్ సంస్థ సౌజన్యంతో ఈనెల 12న కొత్తగూడెం క్లబ్లో జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ జాబ్ మేళా ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరు కానున్నారని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక కొత్తగూడెం క్లబ్లో జాబ్ మేళా సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ సంస్థ సౌజన్యంతో కొత్తగూడెం కేంద్రంగా జరిగే ఈ జాబ్ మేళాకు 50కి పైగా కంపెనీలు హాజరవుతున్నాయని చెప్పారు. జిల్లా నలు మూలల నుండి 10వేల మందికి పైగా హాజరయ్యేలా జిల్లాలో ఉన్న అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని సూచించారు. మూడు వేలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న జాబ్మేళా నిరుద్యోగ్యల పాలిట వరంగా మారుతుందని, ఆర్థికంగా స్థిరపడేందుకుఅవకాశం ఉంటుందన్నారు. 10వ తరగతి పాస్ అయిన వారి నుండి మొదలుకుని, ఐటిఐ, డిప్లొమా, ఫార్మసీ, ఎంబిఏ, ఎంసిఓ, గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేట్, బిఇ, బిటెక్, ఎంటెక్, తదితర చదువులు చదివిన వారంతా ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందేందుకు హాజరుకావచ్చని చెప్పారు. కనీసం రూ.13 వేల నుండి మొదలుకుని రూ.10 లక్షల వరకు నెల ప్యాకేజీతో జీతాలు వచ్చే అవకాశం ఉందని, దిగ్గజ సాఫ్ట్వేర్, ఫార్మసీ కంపెనీలతో పాటు పలు కంపెనీలు వస్తున్నాయని చెప్పారు. జాబ్ మేళాకు హాజరయ్యేందుకు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుందని, క్యూఆర్ కోడ్ ద్వారా కూడా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ఉందని ఎం ఎల్ ఏ చెప్పారు. ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వీలుకాని వారు కూడా నేరుగా హాజరై స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకుని జాబ్మేళాలో పాల్గొనవచ్చని, ఒక్కొక్క అభ్యర్థి కనీసం 5 కంపెనీలు నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరు అయ్యే విధంగా టోకెన్ పాస్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని, ఉద్యోగానికి అభ్యర్థులు ఎంపికైన వెంటనే అక్కడికక్కడే ఆయా కంపెనీలు ఉద్యోగం కల్పిస్తున్నట్లు ఒప్పంద పత్రాలను కూడా ప్రముఖుల చేతుల మీదుగా అందిస్తారని చెప్పారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ జాబ్మేళాలో జిల్లాలోని 40 ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది విస్తృత ప్రచారం నిర్వహించాలని, అధికారులు ఇందుకు సంబంధించి ఓ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలన్నారు. అనంతరం జాబ్ మేళా ప్రచార పోస్టర్లు విడుదల చేశారు. తహశీల్దార్ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మురళీధర్, సింగరేణి ఎస్ ఓ -2 జిఎం కోటిరెడ్డి, ఏజిఎం (సివిల్) రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) మోహన్ రావు, ఎస్టేట్ ఆఫీసర్ తావుర్య, జాబ్ మేళా కో-ఆర్డినేటర్ చందర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, కొత్తగూడెం ఆర్డిఓ మధు, కొత్తగూడెం కార్పోరేషన్ కమీషనర్ సుజాత, డిఎస్పి రెహమాన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, గుర్తింపు సంఘం నాయకులు వట్టికొండ మల్లికార్జునరావు, జి.వీరస్వామి, మధు కృష్ణ,సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, చంద్రగిరి శ్రీనివాసరావు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సైబర్ క్రైమ్ అండ్ డ్రగ్స్ నియంత్రణపై అవగాహన

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న సైబర్ క్రైమ్ డిఎస్పి అశోక్ కుమార్, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల ప్రకారం, కొత్తగూడెం జిల్లా సైబర్ క్రైమ్ డిఎస్పి బి.అశోక్ కుమార్, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ 2 టౌన్ సిఐ ప్రతాప్ లు సైబర్ క్రైమ్ అండ్ డ్రగ్స్ నియంత్రణ పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు అందులో భాగంగా పోలీస్ డిపార్ట్మెంట్ వారు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది అధికారులకు పై విషయాలపై అవగాహన సదస్సు కల్పించుటకు సమావేశ కార్యక్రమం నిర్వహించుటకు అనుమతి కోరడమైనది వారి అభ్యర్థన మేరకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ అధికారులకు ఉద్యోగులకు గురువారంన సైబర్ క్రైమ్ మత్తు పదార్థాల నియంత్రణ కొరకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా సైబర్ క్రైమ్ డిఎస్పి బి.అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో భారతదేశంలో సైబర్ క్రైమ్ కేసులు వృద్ధి చెందుతున్నాయని 2022లో 10.29 లక్షలు ఉన్న సైబర్ క్రైమ్ ఘటనలు 2024లో 22.68 లక్షలకు చేరుకున్నాయని నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో వచ్చిన ఫైనాన్షియల్ ఫ్రాడ్స్ ద్వారా ?36.45 లక్షలు మోసపోయినట్లు నమోదు అయ్యాయని ఈ నేరాల నివారణ కొరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ %×%4 సి అనేక చర్యలు చేపడుతోందని ఇందులో భాగంగా 24,600 మంది పోలీస్ సిబ్బందికి ట్రైనింగ్ అందించబడిందని అలాగే 3,962 స్కైప్ ఐడీలు, 83,668 వాట్సాప్ అకౌంట్లు బ్లాక్ చేయబడ్డాయని. సైబర్ ఫ్రాడ్లపై ప్రజలకు సత్వర సహాయం కల్పించేందుకు 1930 హెల్ప్లైన్ నంబరు అందుబాటులో ఉందని అన్నారు.డ్రగ్స్ విషయంలో, 2025లో ఇప్పటి వరకూ 88 కేసుల్లో రూ.5.79 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు స్వాధీనం చేసుకోగా, 107 మందిని అరెస్టు చేశారని గత ఏడాదితో పోల్చితే ఇది 59% అధికం అని ఈ నేరాల నివారణ కోసం ఎన్సీబీతో పాటు ఇతర సంస్థలతో కలిసి రైళ్లలో తనిఖీలు మరింత కఠినతరం చేశారని, డ్రగ్స్ వినియోగం యువత ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థను కూడా దెబ్బతీస్తోందని, మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం చేసిన వారికి కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.సైబర్ నేరాలు దేశంలో వేగంగా పెరుగుతున్నాయి. గత ఏడాది సైబర్ కేసులు భారీగా నమోదయ్యాయని, డ్రగ్స్ వినియోగం మారుమూల ప్రాంతాల వరకూ విస్తరించిన విషయం ఆందోళన కలిగిస్తోందని, నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారని, ప్రజలు పోలీసులకు సహకరించాలని, అప్రమత్తంగా ఉండాలని హాజరైన ఉద్యోగులందరికీ సూచించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పదమైన ఆన్లైన్ లింకులు, కాల్స్కు స్పందించకూడదని, ఫ్రాడ్ అవుట్లను నివారించేందుకు 1930 హెల్ప్లైన్ అందుబాటులో ఉందని,ప్రజలందరూ గమనించి, అనుమానాస్పదమైన కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు లేదా సంబంధిత హెల్ప్లైన్లకు సమాచారం ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమము కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎంతో పాటు డీజీఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, సెక్యూరిటీ అధికారి అభిలాష్ ఎస్టేట్ అధికారి తావూరియా ఇతర విభాగాల అధిపతులు, అధికారులు వారి జనరల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.







# డిసెంబర్ 26న 5 లక్షల మందితో ఖమ్మం లో సిపిఐ భారీ బహిరంగ సభ

## రామవరం మున్సిపాలిటీలో ఇంటింటికీ సిపిఐ. ప్రచారం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా కార్మిక కర్షక బలహీన వర్గాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలనిన సిపిఐ రామవరం బ్రాంచ్ కార్యదర్శి మర్రి గోపి పిలుపునిచ్చారు ఇందులో భాగంగా రామవరం లో ఇంటింటి సిపిఐ కార్యక్రమం ద్వారా ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు, ఈ సందర్భంగా మర్రి గోపి మాట్లాడుతూ సిపిఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఘన చరిత్రను ప్రజలకు తెలిపారు, దేశంలో అధికారం లేకపోయినా నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసింది కేవలం భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనన్నారు. ప్రజల పక్షాన నిలబడుతూ అనేక ఉద్యమాలను నిర్వహించి ప్రజలకు కార్మికులకు నిలబడుతూ అనేక ఉద్యమాలను



నిర్వహించి ప్రజలకు కార్మికులకు హక్కులు సాధించి పెట్టిన ఘన చరిత్ర సిపిఐ సొంతమన్నారు, ఈ క్రమంలో ఎందరో పార్టీ అగ్ర నాయకులు అసువులు భాషరన్నారు. 1920,డిసెంబర్ 25న సిపిఐ యూపీలోని కాన్పూర్లో ఆవిర్భవించిందని, నాటి నుంచి నేటి వరకు అనేక పోరాటాలు చేసి హక్కులు సాధించిందన్నారు.డిసెంబర్ 25 న శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించే సభకు ఆర్థిక సహాయ సహకారం అందించాలని కోరారు, ఖమ్మంలో 5 లక్షల మందితో భారీ జనసభ నిర్వహిస్తున్నామని తెలిపారు.దీనికి 40 దేశాల నుండి ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారని, కార్మికులు కర్షకులు ఉద్యోగులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యవర్గ సభ్యులు బరిగెల భూపేష్ కుమార్, గుత్తుల శ్రీనివాస్, దాసరి అశోక్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# హైటెక్ సిటీ యశోద ఆసుపత్రిలో

## అధునాతన చేతి పునర్నిర్మాణ శస్త్రచికిత్స విజయవంతం






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం ( ) హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్స్‌లోని ప్లాస్టిక్ మరియు పునర్నిర్మాణ శస్త్రచికిత్స విభాగం, శస్త్రచికిత్స నైపుణ్యాన్ని అద్భుతంగా ప్రదర్శించింది. 41 సంవత్సరాల భూక్య లింగమూర్తికి సంక్లిష్టమైన డబుల్-లెవల్ ఫోర్ ఆర్మ్ పునర్నిర్మాణాన్ని విజయవంతంగా నిర్వహించింది. అతను పనిలో ఉన్నప్పుడు ఐరన్-కటింగ్ యంత్రం వలన ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స పొందిన తర్వాత రోగిని యశోద హాస్పిటల్స్ కు తీసుకువచ్చారు. పరీక్షలో, అతనికి లోతైన గాయాలు, చేతి కదలికలు కోల్పోవడం మరియు గాయం చలనం లేకపోవడం వంటివి కనిపించాయి. ప్రాక్సిమల్ మరియు డిస్టల్ ముంజేయి రెండింటిలోనూ బహుళ స్నాయువులు, నరాలు మరియు నాళాలను అన్వేషించడానికి మరియు మరమ్మత్తు చేయడానికి వెంటనే శస్త్రచికిత్స చేయాలనే నిర్ణయం తీసుకున్నారు. డాక్టర్ పి. ప్రకాష్, కన్సల్టెంట్ ప్లాస్టిక్, పునర్నిర్మాణ శస్త్రచికిత్స, నేతృత్వంలో జరిగిన ఈ కన్సల్టెంట్ ప్లాస్టిక్, పునర్నిర్మాణ శస్త్రచికిత్స, నేతృత్వంలో జరిగిన ఈ ప్రక్రియలో అదునాతన పునర్నిర్మాణ పద్ధతులను ఉపయోగించి క్లిష్టమైన నిర్మాణాల మైక్రోసర్జికల్ మరమ్మత్తు జరిగింది. ఈ శస్త్రచికిత్స విజయవంతమైంది. రక్త ప్రసరణ బాగా పునరుద్ధరించబడింది మరియు చేతివేళ్లకు వాస్కులారిటీ (శరీర కణజాలాలకు పోషకాలు మరియు ఆక్సిజన్ ను అందించడం) సంరక్షించబడింది.

"బహుళ స్నాయువులు, ధమనులు మరియు నరాలతో కూడిన గాయం యొక్క డబుల్-లెవల్ స్వభావం కారణంగా ఇది ఒక సవాలుతో కూడిన కేసు. అత్యవసర చికిత్స మరియు ఖచ్చితమైన మైకోసర్జికల్ మరమ్మత్తు పేషేంట్ అవయవాలను కాపాడటంలో మరియు క్రియాత్మక కోలుకోవడంలో కీలక పాత్ర పోషించింది, "అని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ ప్లాస్టిక్ రీకన్స్ట్రక్టివ్ సర్జన్ డాక్టర్ పి. ప్రకాష్ అన్నారు. శస్త్రచికిత్స తర్వాత, పేషేంట్ స్థిరమైన మెరుగుదల చూపించాడు మరియు స్థిరమైన స్థితిలో డిశ్చార్జ్ అయ్యాడు. అతనికి ఫిజియోథెరపీ మరియు క్రమం తప్పకుండా పాలో-అప్ చేయడాన్ని సూచించారు. సంక్లిష్టమైన గాయం మరియు అవయన గాయాలతో బాధపడుతున్న పేషేంట్లకు ప్రపంచ స్థాయి సంరక్షణను అందిస్తూ, అదునాతన పునర్నిర్మాణ మరియు మైక్రోసర్జికల్ విదానాలలో యశోద హాస్పిటల్స్ ముందంజలో ఉంది.

**యశోద హాస్పిటల్స్ గురించి**

గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు (సికింద్రాబాద్, సోమాజిగూడ మరియు మలక్ పేట్, హైటెక్ సిటీ) 4 వేల పడకలు కలిగి ఉన్న అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్. వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే, అదునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికీ చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు, చురుకైన నాయకత్వం మరియు బలమైన నిర్వహణ వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అభివృద్ధి చెందింది. పీషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుంది అరుదైన మరియు సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తుంది. యశోద గ్రూప్ మెడిసిన్ మరియు సర్జరీకి సంబంధించిన ప్రతి స్పెషాలిటీ మరియు సట్ స్పెషాలిటీలో అదునాతన రోగనిర్ధారణ మరియు చికిత్సా సంరక్షణను అందించడం ద్వారా వైద్య నైపుణ్యం మరియు అధునాతన విదానాలను నిర్వహిస్తుంది. భారతదేశంలోనే అతిపెద్ద వైద్య సదుపాయాలలో ఒకటిగా భావిస్తున్న తెలంగాణలోని హైదరాబాద్లో 4000 పడకల సామర్థ్యంతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుంది.

---

# రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి,

## 13.75 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి

### అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో ప్రత్యేక సమీక్షలో సింగరేణి సీ అండ్ ఎండీ ఎన్. బలరామ్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

సింగరేణి భవన్ : ఈ ఏడాది కురిసిన భారీ వర్షాల వల్ల తొలి అర్థ సంవత్సరంలో అన్ని విభాగాల్లో కొంచెం వెనకబడి ఉన్నామని, ఇప్పుడు వర్షాలు పూర్తిగా తగ్గిపోయినందున ఉత్పత్తిని గణనీయంగా పెంచి లోటును భర్తీ చేసుకొని లక్ష్యాలు సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన సంస్థ డైరెక్టర్లు, వివిధ కార్పోరేట్ విభాగాల జనరల్ మేనేజర్లతో పాటు అన్ని ఏరియాల్లోని జనరల్ మేనేజర్లతో విడివిడిగా సమావేశమై ఏరియాల వారీగా ఉత్పత్తి, రవాణా వంటి అంశాలను సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ నెలలో సాధించాల్సిన 72 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యానికి గాను రోజుకు రెండు లక్షల నలభై వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా సాధించాలని ఆయన పిలుపునిచ్చారు, అలాగే రోజుకు కనీసం 13 లక్షల 75 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాల్సి ఉంటుందని ఆదేశించారు. రక్షణ తో కూడిన ఉత్పత్తి కోసం అందరూ సమష్టిగా పనిచేయాలని ఆదేశించారు.సింగరేణి సంస్థ వివిధ వ్యాపార విస్తరణ చర్యలు తీసుకున్నప్పటికీ ప్రధాన వ్యాపారం బొగ్గు ఉత్పత్తి కనుక దీని మీద అందరూ శ్రద్ధ పెట్టాలన్నారు. మైనింగ్ తో పాటు పర్సనల్, రక్షణ, తదితర అధికారులు కూడా ఒక్క ఫైల్ కూడా పెండింగ్ లో లేకుండా అన్ని పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తుండాలన్నారు. నిబంధనల ప్రకారం ఏ ఏ అధికారికి లేదా ఉద్యోగికి ఏ అవకాశాలు రావాలో అవి వారు పొందే విధంగా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. సింగరేణి సంస్థను సంపూర్ణంగా ప్రమాదరహిత కంపెనీ గా రూపుదిద్దాలని నిర్ణయించుకున్నామని, కానీ గత ఏడాది దురదృష్టవశాత్తు మూడు మరణాలు సంభవించాయని, ఈ ఏడాది ఒక్క మరణం కూడా జరగకుండా ప్రమాదాలను నివారించడానికి అందరు అధికారులు కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా భూగర్భ గనుల్లో తనిఖీలు పెంచాలని సూచించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయన సమీక్ష నిర్వహించారు. కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ గనికి సంబంధించి అన్ని అనుమతులు లభించిన కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ గనికి సంబంధించి అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో వచ్చే మార్చి కల్లా కనీసం ఆరు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఆదేశించారు. అలాగే మిగిలిన కొత్త గనులకు ఇంకా సాధించవలసి ఉన్న అవసరంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ ఏడాది మొత్తం నాలుగు గనులు ప్రారంభించుకోవాలన్నారు.

ఇప్పటివరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాత్రమే ఏరియాల జనరల్ మేనేజర్లతో నెలవారి సమీక్ష కార్యాక్రమాలను నిర్వహించిన చైర్మన్ ఈసారి ప్రత్యక్షంగా అన్ని ఏరియాల జీఎంలను సమావేశానికి రప్పించి సంబంధిత డైరెక్టర్లు, వివిధ కార్పోరేట్ విభాగాల జీఎంల సమక్షంలో సుదీర్ఘంగా, కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియాల అవసరాలకు సంబంధించిన కొన్ని నిర్ణయాలు అప్పటికప్పుడే తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, ఎం. తిరుమల రావు, ఈడి కోల్ మూమెంట్ బి. వెంకన్న, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ పరిగేన్, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్ టి. శ్రీనివాస్ ఇంకా వివిధ కార్పోరేట్ విభాగాల జనరల్ మేనేజర్లు ప్రత్యక్షంగానూ మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

---

# ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌కు డోలపేట రైతుల అభినందనలు



రాజాం ఎల్లో సింగం

డోలపేట దేవాదాయభూముల వ్యవహారంపై అసెంబ్లీలో ప్రస్తావించి, రైతులకు న్యాయం జరిగేలా ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ చేస్తున్న కృషికి డోలపేట గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. గురువారం శ్యాంపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన్ను కలిసి గ్రామ పెద్ద డోల రామచంద్రి నాయుడు, టంకాల శంకర్రావు తదితరుల ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు, పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. తమ తాతముత్తాల నుంచి సాగులో ఉన్న భూములను దేవాదాయశాఖ వారు వారికి చెందినవిగా తామందర్నీ ఇబ్బంది పెడుతున్నారన్నారు. బొబ్బిలి జమిందారుల రికార్డుల్లో కూడా ఎక్కడా భూముల వ్యవహారం లేదన్నారు. దీనిపై అసెంబ్లీ లో ప్రస్తావించిన ఎమ్మెల్యే కోండ్రుకు తామంతా రుణపడి ఉంటామంటూ, త్వరలో సమస్య పరిష్కారమవుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

# కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్‌లో ముగిసిన

## యోగ మరియు ధ్యానం శిక్షణ సమావేశాలు.

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీజీఎం క్రిస్టోఫర్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



కొత్తగూడెం : సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ లో హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ రామచంద్ర మిషన్ వారు గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న ఉచిత యోగా ధ్యానం శిక్షణ సమావేశాలు నేటితో ముగిశాయి.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీజీఎం క్రిస్టోఫర్ మాట్లాడుతూ కార్మికుల శారీరక, మానసిక ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మన సంస్థ సిఎండి బలరాం నాయక్ అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. వారి ఆదేశాల మేరకు సంస్థలో చేపడుతున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాలను మన కొత్తగూడెం ఏరియా రథసారథి జీఎం షాలెం రాజు ఎప్పటికప్పుడు అమలుపరుస్తున్నారని అందులో భాగంగా వారి ఆదేశాల మేరకు తాము ఏరియా వర్క్ షాప్ లో యోగా ధ్యానం సమావేశాలు నిర్వహించామని తెలిపారు. సింగరేణి సంస్థ విజ్ఞప్తి మేరకు హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ రామచంద్ర మిషన్ వారు వర్క్ షాప్ లో మూడు రోజులపాటు స్వచ్ఛంధంగా యోగా ధ్యానం సంబంధిత శిక్షణ సమావేశాలు నిర్వహించినందుకు యోగా గురువు మాధురి, రామచంద్ర మిషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికులు ప్రతిరోజూ యోగా ధ్యానం చేయడం వల్ల ఒత్తిడిని జయించి మానసిక ప్రశాంతత పొందుతారని తద్వారా రక్షణ తో కూడిన విధులు నిర్వహించి సంస్థ ఉత్పత్తి ఉత్పాదక లో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమార్థం సంస్థ చేపడుతున్నటువంటి ప్రతి కార్యమాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్మికుల కొరకు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న సీఎండి బలరాం నాయక్ కి , కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు డిప్యూటీ సూపరిండెంట్ ఇంజనీర్ లు బి శంకర్,అనిల్, ఉపేందర్ బాబు ఐ ఎన్ టి యు సి పిట్ కార్యదర్శి సత్తార్ పాషా అన్ని సెక్షన్ ల కార్మికులు ,సూపర్వైజర్ లు, అప్రెంటిస్ ట్రైనీలు పాల్గొన్నారు.

# ప్రకృతి సేద్యం ఆహారం పరమ ఔషధం..

## మాజీమంత్రి.. రాజాం ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్





వంగర.రాజాంఎల్లోసింగం
దేశవాళీ విత్తనాలతో పశువుల మలమూత్రాలతో గొర్రెలమందలు కాచి పచ్చి రొట్ట ఎరవులు పలుపంటలు విధానంతో ప్రకృతి వనరుల తో పండించిన ఆహారం సంపూర్ణపోషకాలతోకూడిన పరమౌషదమని మాజీమంత్రి వర్యులు రాజాం నియోజకవర్గం శాసనసభ్యులు కోండ్రు మురళిమోహన్ అన్నారు. గురువారం రాజాం కేంపు కార్యాలయం వద్ద వంగర మండలం కొత్తవలస గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయం రైతు జాతీయరైతునేస్తం అవార్డు గ్రహీత, పెంకి గౌరీశ్వరరావు పండించిన ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన మైసూరుమల్లిక దేశవాళీ బ్రౌన్ రైసు ను అందజేసి ఆయన గత పన్నెండు సంవత్సరాలగా పండిస్తున్న విదానాన్ని తెలియజేసారు .మరియు అబియ్యంలో ఉండే పోషకాల పాంప్లెట్ ను అందజేసారు ఈసందర్భంగా కోండ్రు మురళీ మోహన్ మాట్లాడు తూ ప్రకృతి వ్యవసాయం రైతులు పండించిన పరిశీలించి నియోజకవర్గం లో ప్రకృతివ్యవసాయం రైతులను ప్రోత్సహిస్తాన్నారు.ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుగారు. రాష్ట్రంలో రైతులను రసాయవ ఎరువులు తగ్గించి ప్రకృతి వ్యవసాయం చేసి ఆరోగ్యకరమైన పంటలు పండించాలని కోరుతున్నారన్నారు . ఈకార్యక్రమంలో రాజాం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మనగురాన నారాయణరావు నయోజకవర్గం పి4 కమిటీసభ్యులు దుప్పలపూడి శ్రీనివాసరావు టంకాల నాగరాజు పెంకి చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ..



నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్
పట్టణం కాకాని నగర్‌ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో గురువారం నాడు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మొత్తం 59 మంది లబ్దిదారులకు రూ.31,83,832 విలువైన ఆర్థిక సహాయం చెక్కుల రూపంలో మంజూరైంది. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమినేతలతో కలిసి లబ్దిదారులకు చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అవసరంలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ద్వారా మద్దతు అందించడం ఎంతో సంతృప్తికరమైన విషయం” అని పేర్కొన్నారు.చెక్కులు అందుకున్న లబ్దిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు , ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారికీ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు,పార్టీ నాయకులు, లబ్దిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



తిరుపతి (ఎల్లో సింగం)
తిరుమల తిరుపతి దేవస్థానం ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ జన్మదినం సందర్భంగా తిరుపతి లోని అడ్మినిస్ట్రేషన్ ఆఫీసు నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా కోడూరు బాలసుబ్రమణ్యం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి పెరుమాళ్ మధు, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం గంగమ్మ తల్లికి 122గ్రాములు వెండి కానుక



కుప్పం నవంబర్ 56(ఎల్లోసింగం)
కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థానం నందు అమ్మవారికి వెండితో సుమారు 27 కేజీలు, 4 అడుగుల వెడల్పుతో 9 తల నాగ పడగలు చేయించాలని దైవ సంకల్పం అయినది.. శ్రీమతి సుమంగళ శ్రీ రవి %d% సన్స్ కమతమూరు, కుప్పం వారు తమ వద్ద ఉన్న 122 గ్రాముల పాత వెండిని అమ్మవారికి సమర్పించారు. వారికి వారి కుటుంబ సభ్యులకు తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ చైర్మన్ %దీవీఖ% రవిచంద్రబాబు మరియు ట్రస్ట్ బోర్డు సభ్యులు

# మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు తెదేపా సీనియర్ నేత చుండు వాసు ని పరామర్శించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ : ఎల్లో సింగం రిపోర్టార్
రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై నందిగామ పట్టణం కేవిఆర్ హాస్పటల్ నందు చికిత్స పొందుతున్న మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు తెదేపా సీనియర్ నేత చుండు వాసు ని హాస్పటల్లో కలిసి పరామర్శించి ప్రస్తుత తన ఆరోగ్య పరిస్థితులను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . ఈ కార్యక్రమంలో కూటమినేతలు తదితరులు పాల్గొన్నారు.
%జుఅం

# ఓటర్ల ప్రక్షాళన జాబితాపై దృష్టి సారించాలి...

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్




**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
ఓటర్ల ప్రక్షాళన జాబితా రూప కల్పనపై జిల్లా ఎన్నికల అధికారులు దృష్టి సారిం చాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తెలిపారు. ఓటర్ల ప్రక్షాళన జాబితా తయారీపై జిల్లా కలెక్టర్లతో ఆయన శిక్షణ కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడు తూ ఓటర్ల జాబితా రూపకల్పనకు బిఎల్ఓ లు సర్వే చేయాలని అన్నారు. 2002 సంవత్సరం నాటి ఓటర్లు, 2025 ఓటర్ల జాబితాతో పోల్చి విచారణ చేపట్టాలని, ఇంటింటా ఓటర్ల సర్వే విచారణ జరపాలని కోరారు. 2002 సంవత్సరంలో ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నవారు ఆధారాలు చూపించాల్సిన అవసరం లేదని, 1987 నుంచి 2004 వరకు ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్ల ను తండ్రి పేరుతో అనుసంధానించా లని స్పష్టం చేశారు. 2004 తర్వాత ఓటర్లు గా నమోదైన వారంతా తల్లిదండ్రులు లేదా కుటుంబ సభ్యుల ధ్రువీకరణ తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. బి ఎల్ ఓ లు ఇంటిం టా సర్వే చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల ధ్రువీకరణ పత్రాల పరిశీలన తప్పనిసరిగా చేపట్టేలా అధికారులు శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ ప్రక్రి యను రాజకీయ పార్టీల భాగస్వామ్యంతో చేపట్టాలని, నూతనంగా ఓటు హక్కు పొం దిన వారికి ఓటర్ల గుర్తింపు కార్డులు జారీ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో వర్చువల్ గా జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి హాజరు కాగా, కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ పి. ధర్మచంద్రారెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు...

# సీఆర్ఎమ్ కేంద్ర వైద్య బృంద సభ్యులు ఆరోగ్య సేవలపై పరిశీలన...



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
ఆరోగ్య కార్యక్రమాలు, వైద్య సేవలు నిర్వ హిస్తున్న తీరు పరిశీలనలో బాగంగా కామన్ రివ్యూ మిషన్ కేంద్ర వైద్య బృంద సభ్యులు జిల్లాలో మూడు రోజులుగా పర్యటించారు. ఈ నేపథ్యంలో కేంద్ర వైద్య బృంద సభ్యులు డా. భవానీసింగ్, డా. దీపికా శర్మ నేతృత్వం లో డా. రమణ,నీరజ్ కుమార్,అంకుర్ శర్మ లతో కూడిన బృందం గురువారం జిల్లా ఆ సుపత్రి,బాలల సత్వర చికిత్సా కేంద్రం, జగ న్నాథపురం అర్బన్ పీహెచ్ సీలను లను రాష్ట్ర బృందంతో కలిసి తనిఖీలు చేపట్టా రు. ముందుగా వైద్య అధికారులు, వైద్యుల తో జిల్లా ఆసుపత్రిలో సమీక్షించారు. ఆసుప త్రి సేవలపై సూపరింటెండెంట్ పవర్ ప్రజంటే షన్ ద్వారా వివరించారు. అనంతరం సీఆర్ ఎమ్ టీమ్ ఆసుపత్రిలో వివిధ విభాగాలను పరిశీలించి అక్కడ వైద్య సేవలపై పరిశీలన చేసి సిబ్బంది పనితీరుపై పలు ప్రశ్నలు అడి గి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడారు. డీఈఐసీ లో బాలలకు అందజేస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. వినికిడి సమస్య ఉన్న కొంతమంది బాలలకు ఉపకరణాలు అందజేశారు, జిల్లా ఆసుపత్రిలో క్షయవ్యా ధి గ్రాస్థులకు పోషక ఆహార కిట్లును అంద జేశారు. అనంతరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను సందర్శించి ఆరోగ్యా పథకాలు అమలు తీరుపై ఆరా తీసి వైద్య సేవలు సిబ్బంది పని తీరును పరిశీలించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గిరిజన గ్రామీ ణ ప్రాంతాలలో వైద్య సేవలు అందుతున్న తీరు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలు సంక్షే మ పథకాలు ప్రజలకు ఏ మేరకు చేరువ అవుతున్నాయి. అలాగే జిల్లాలో వైద్య సేవ లు మరింత విస్తృతం చేసేందుకు అవసరం అయిన మౌలిక సదుపాయలపై తెలుసుకో వడం జరిగిందని అన్నారు. ఈ పరిశీలన నివే దికలను ప్రభుత్వానికి సమర్పించడం జరు గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు సంచాలకులు డా. అనిల్ కుమార్, డీ ఎం. హెచ్ వో డా. ఎస్. భాస్కర్ రావు, డీ సీహెచ్ ఎస్ డా. నాగభూషణరావు ఆరోగ్యశాఖ అధికారులు విజయమోహన్, టి. జగన్ మోహన్, రఘు, వినోద్ వివిధ వి భాగల వైద్య నిపుణులు,సిబ్బంది పాల్గొ న్నారు.

# గిరిజనుల సమస్యల పరిష్కారానికి కొత్త వేదిక....

## ఐటీడీఏ పరిధిలో ప్రతి శుక్రవారం 'గిరిజన గ్రీవెన్స్ డే' నిర్వహణకు ఆదేశాలు



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన ఫిర్యాదు లపరిష్కారంపై ఏజెన్సీ స్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకతను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని, ఈ దిశగా కీలక నిర్ణ యం తీసుకుందని జిల్లా కలెక్టర్ డా. ఎన్ ప్రభాకర రెడ్డి అన్నారు. గిరిజన పౌరుల సమ స్యలను వేగంగా మరియు సమర్థవంతంగా పరిష్కరించడానికి ప్రతి శుక్రవారం రోజున రెండు ఐటీడీఏ (సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ) పరిధిలో ప్రత్యేకంగా 'గిరిజన గ్రీవెన్స్ డే' నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి శుక్రవారం సంబంధిత ఐ టీడీఏ ప్రధాన కార్యాలయంలో ఈ "గిరిజన గ్రీవెన్స్ డే" తప్పనిసరిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమం, రెవెన్యూ, గృహనిర్మాణం, విద్య, ఆరోగ్యం మరియు ఇతర సంక్షేమ కార్యక్రమాలతో వ్యవహరించే సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు విధిగా హాజరు కావాలన్నారు. గిరిజన వ్యక్తులు, సంఘాల నుండి స్వీకరించిన ప్రతి పిటిష న్‌ను తప్పనిసరిగా నమోదు చేయడంతో పాటు, ఫిర్యాదుదారులకు తక్షణమే రసీదు లు జారీ చేయాలని అన్నారు,స్వీకరించిన అన్ని ఫిర్యాదులపై కాల పరిమితిలోపు తదుపరి చర్యలు చేపట్టాలని, పరిష్కారాన్ని నిర్ధారించాలన్నారు. ఈ ప్రత్యేక వేదికను ఏ ర్పాటు చేయడం ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో ని గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కా రం చూపడమే కాకుండా, వారి హక్కులు, సంక్షేమ కార్యక్రమాల అమలులో సమ్మిళిత పాలనను బలోపేతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ చొరవ గిరిజన స మాజంలో సానుకూల ప్రభావం చూపుతుం దని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పుల్లంపేట వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న టిడిపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల



**నందలూరు నవంబర్ 6, (ఎల్లో సింగం ప్రతినిధి)**
నందలూరు మండలం లేబాక గ్రామంలో వరుని స్వగృహము నుందు ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపై జరిగిన పుల్లంపేట చంద్రయ్య కుమారుని వివాహ మహోత్సవములో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల రాయుడు పాల్గొని శివ- కావ్య అనే నూతన వధూవరులను శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ జమ్మలమూడి హనుమంతరావు అలియాస్ విష్ణుకు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు



**నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్**
పట్టణంలో కాకాని నగర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యవారిని వారి కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన పెద్దవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (%ూాజూ%) చైర్మన్ జమ్మలమూడి హనుమంతరావు అలియాస్ విష్ణు మర్యాదపూర్వకంగా కలిసారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమినేతల సమక్షంలో శ్రీ హనుమంతరావు గారిని శాలువాతో సత్కరించి, ఆయనకు తన శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త పదవిలో ఆయన విజయవంతంగా వ్యవహరించి రైతుల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కూటమినేతలు, పార్టీ నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ను మర్యాదపూర్వక కలిసిన యల్లటూరు





**రాయచోటి నవంబర్ 6, (ఎల్లో సింగం ప్రతినిధి)**
అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఐఏఎస్ ను మరియు అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ను రాయచోటి లోని వారి కార్యాలయంలో రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. వారితో పాటు నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్,జనసేన నాయకులు వినోద్ వర్మ తదితరులు కలిశారు,



5-11-2025 విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎంఎల్ఏ మరియు ప్రభుత్వ విప్ శ్రీ బొండా ఉమా మహేశ్వర రావు గారి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ నగర్(న్యూ రాజరాజేశ్వరీ పేట)నందు నూతనంగా నిర్మిస్తున్న నాగవంశం కళ్యాణ మండపం నిర్మాణ పనులలో భాగంగా మొదటి అంతస్తుకు సంబంధించిన స్లాబ్ పనులను నాగవంశం సంఘం నాయకులు,సభ్యులతో కలసి కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించి శరవేగంగా జరుగుతున్న పనులను పర్యవేక్షించిన ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎరుబోతు రమణారావు

# జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం జిల్లా కోర్టు మీటింగ్ హాలులో జిల్లా అధికారులతో న్యాయమూర్తులు సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ పెండింగ్ కేసులలో త్వరితగతీన సాక్షులను కోర్టుల వారీగా తీసుకొని రావాలని , స్పీడు డిస్పోజల్ కు సహకరించాలని, వారంట్ పెండింగ్ లో ఉన్న కేసులలో వారంట్ లు త్వరితగతిన అమలుపరచాలని చెక్కు బౌన్స్ కేసులలో ఫిర్యాదుదారుల సహకారంతో అట్టి వారెంట్ లను అమలుపరచాలని ,వర్షాలు అధికంగా కురుస్తున్నందున ఇల్లందు, మణుగూరు కోర్టు కాంపౌండ్ లను పరిశీలించాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత మాట్లాడుతూ ముఖ్యంగా పోక్సో కేసులలో సాక్ష్యం వెంట వెంటనే తీసుకుని రావాలని అందులకు పోలీసు అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అధారిటీ సెక్రటరీ ఎం. రాజేందర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కే.కిరణ్ కుమార్, మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే. సాయి ఎస్.పి.బిరుదు రాజు రోహిత్ రాజు, జాయింట్ కలెక్టర్ డి. వేణుగోపాల్ ,భద్రాచలం ఏ .ఎస్పీ విక్రాంత్, డిసిఆర్బి డీఎస్పీ ఏం .మల్లయ్య స్వామి, కొత్తగూడెం,పాల్వంచ, మణుగూరు డిఎస్పీలు, ఎక్సైజ్ డిఎస్పి ,ఫారెస్ట్ అధికారులు ,మున్సిపల్ కమిషనర్ సుజాత, అన్ని డివిజన్ల సర్కిల్ ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు, పాల్గొనగా ఈ సందర్భంగా ఎస్పీ బిరుదు రాజు రోహిత్ రాజు ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సెప్టెంబర్ 13న జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులు పరిష్కరించిన ధర్మిలా కోర్టు కానిస్టేబుల్ లకు, కోర్టు లైజాన్ ఆఫీసర్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

# సైబర్ నేరాలపై అవగాహన -స్టేట్ బ్యాంకులో ఎస్ఐ బ్రహ్మ నాయుడు

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం రిపోర్టర్ నవంబర్ 6

సూళ్లూరుపేట: స్థానిక స్టేట్ బ్యాంకులో సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐడీ విభాగం అధికారులు సూళ్లూరుపేట ఎస్ఐ బ్రహ్మ నాయుడు ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రియమైన స్టేట్ బ్యాంకు వినియోగదారులు, అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయవద్దు, అని తెలియని ఈమెయిల్‌లలోని అటాచ్‌మెంట్‌లను తెరవవద్దు అని హెచ్చరించారు. సైబర్ నేరాల






రకాలు నకిలీ ఈమెయిల్‌లు ఫిషింగ్ బ్యాంక్ పేరుతో నకిలీ సందేశాలు పంపించి, ఖాతా వివరాలు దొంగిలించే ప్రయత్నాలు. మాల్వేర్ దాడులు %-% వైరస్‌లు, స్పైవేర్ వంటి సాఫ్ట్‌వేర్‌ల ద్వారా కంప్యూటర్లలోకి చొరబడి సమాచారాన్ని దొంగిలించడం.

సిమ్ స్వాపింగ్ మొబైల్ నంబర్లను హ్యాక్ చేసి, ఓటీపీలు దొంగిలించడం ద్వారా ఆన్‌లైన్ లావాదేవీలను మోసం చేయడం. అలాగే, మోసం జరిగితే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని, లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని ఎస్ఐ బ్రహ్మ నాయుడు పిలుపునిచ్చారు.

# టపా ఇండ్లు కేంద్రంగా డీజిల్ దందా

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం రిపోర్టర్ నవంబర్ 6 గురువారం

దొరవారిసత్రం మండలం టపాయిండ్లు దగ్గర డీజిల్ దందాకు కేంద్రంగా మారింది సూళ్లూరుపేట టోల్ ప్లాజా దగ్గర ఉన్న ఈ గ్రామంలో జాతీయ రహదారి కి రెండు వైపులా ఇల్లు ఉన్నాయి ఇల్లు దగ్గర దుకాణాలు ఏర్పాటు చేసి లారీలు నుంచి అతి తక్కువ ధరకు డీజిల్ కొనుగోలు చేసికొని విక్రయిస్తున్నారు ఎలా దీన్ని పదిమంది వ్యాపారంగా మార్చుకున్నట్లు తెలుస్తున్నది వేలాది లీటర్లు డీజిల్ నిల్వచేసి ఉంచుతున్నారు గత రెండు మూడు సంవత్సరాల నుంచి వ్యాపారాలు చేస్తున్నారు తమ దుకాణం వద్ద డీజిల్ కొనుగోలుకు ఒక సంకేతంగా వాటర్ క్యాన్లను డీజిల్ క్యానుల్ ను హైవే రోడ్డు పక్కన వారి వారి దుకాణాల వద్ద వేలాడి కడుతున్నారు వీటిని చూసి ఆ లారీ డ్రైవర్లు ఆ దుకాణాల వద్ద ఆపి ఒక లీటర్ డీజిల్ ను రూపాయలు 60 లెక్కన అమ్మేస్తున్నారు వచ్చిన కాడికి లాభం అనుకుని ఇలా తమ యజమానులను డ్రైవర్లు మోసం చేస్తున్నారు ఈ డీజలను కొనే దుకాణదారులు స్థానికంగా ట్రాక్టర్ యజమానులకు ఇతర వాహనాలకు వీరు ఒక లీటరు రూపాయలు 90 లెక్కన అమ్ముతున్నారు ఒక ఇద్దరు దుకాణాలు అయితే మాత్రం ఎక్కువగా నిల్వ చేసి ఒక్కొక్క లారీ నుంచి సుమారు 40 లీటర్ల నుండి 100 లీటర్ల వరకు తీస్తున్నారు లారీ డ్రైవర్ ని అడగక ఎందుకు మీరు మీ యజమానులను మోసం చేస్తున్నారు అడిగితే వారికి ముందు ఈ దుకాణం వ్యాపారస్తులు అడిగిన వారిపై తిరగబడుతున్నారు మీరు ఏం చేసుకుంటారు చేసుకోండి అని దుకాణం వారు బెదిరిస్తున్నారు రోడ్డు పక్కన ఉన్న దుకాణాలు ఎక్కువగా చాలా రేగుతున్నాయి మరి ఈ దుకాణాలు పట్ట పోగులే లారీలనుంచి డీజల్ ను తీస్తున్నారు మరి ఈ దుకాణాలు వారు వారు మాత్రం మీరు కేసు పెట్టుకోండి మీరు ఏ పేపర్ కైనా వేసుకోండి మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు మేము చేసేది ఇంతే అనే తీరుగా




వారు మాట్లాడుతున్నారు ఈ విధంగా చేస్తుంటే దీనికి సంబంధించిన అధికారులు ఎక్కడ వారు మాత్రం ధైర్యంగా మేము మామూలు కడుతున్నాం అనే సంబోధిస్తున్నారు ఈ మామూలు ఎక్కడ ఎవరికీ చెందుతున్నాయి త్వరలో వెలుగులోకి వస్తాయి ఈ లారీ నెంబర్ టి ఎన్ 04 బి డి 0253 కాబట్టి దీనికి సంబంధించిన అధికారులను స్పందించ వలసిందిగా కోరుచున్నాము

# కాళంగి నది పరివాహ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం రిపోర్టర్ నవంబర్ 6 గురువారం

కాళంగి నది రిజర్వాయర్ గేట్లు ఎత్తడం వల్ల నదిలో నీటి ప్రవాహం పెరిగిందని అధికారులు తెలిపారు. దీంతో సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని వట్రపాలెం మరియు పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎస్ఐ ప్రజలకు సూచించారు. అధికారులు మాట్లాడుతూ నది పరివాహ ప్రాంతాల్లో నివసించే ప్రజలు రాత్రిపూట ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలను నది తీర ప్రాంతాలకు వెళ్లనీయకూడదని సూచించారు. అవసరమైతే తాత్కాలికంగా సురక్షిత ప్రదేశాలకు తరలించుకోవాలని సూచించారు.



ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# పరిశ్రమల ఏర్పాటుకు బ్యాంకర్లు చొరవ చూపాలి




రాజాం ఎల్లో సింగం

ప్రస్తుతం పరిశ్రమలు పెట్టేందుకు చాలా మంది ముందుకు వస్తున్నారని, అటువంటి వారిని బ్యాంకర్లు ప్రోత్సహించాలని ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ అన్నారు.. గురువారం రాజాంలో జరిగిన జెఎంఎల్బిసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో రాజాం పేరు చెప్పగానే పారిశ్రామిక కేంద్రంగా ఉండేదన్నారు. అనేక కారణాలతో చాలా పరిశ్రమలు మూతపడడంతో చెప్పుకోదగ్గ పరిశ్రమ లేకుండా పోయిందన్నారు. మళ్లీ పూర్వపు వైభవం తెచ్చేలా బ్యాంకర్లు ప్రోత్సహించి పారిశ్రామికవేత్తలకు అండగా నిలవాలన్నారు. తనకు ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేసే సమయంలో ఓ బ్యాంకు మేనేజర్ స్వయంగా వచ్చి రుణం ఇచ్చారని, దానివల్ల కాలేజీ చాలా బాగా నడుస్తోందంటూ, ఈ విధంగా బ్యాంకర్లు చొరవ చూపాలని కోరారు. సమావేశంలో పలువురు బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

# కాపవరం బౌద్ధమహెూత్సవానికి తరలిరావాలి



రాజాం ఎల్లో సింగం

కాపవరం బౌద్ధమహెూత్సవానికి తరలిరండి.. బుద్ధుని మార్గంలో నడవండి పిలుపుతో స్థానిక బిఎస్పీ కార్యాలయంలో పేకేటి రామారావు ఆధ్వర్యంలో పలువురు కరపత్రాలు ఆవిష్కరించారు. కాపవరం పాండవుల మెట్ట అని పిలవబడే కోరుకొండ బౌద్ధక్షేత్రం క్రీస్తుపూర్వం కు చెందినదని అన్నారు. రాజమండ్రి నుండి సుమారు 23 కి.మీ దూరంలో ఇది ఉంది. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందింది. పర్యాటకులకు -అన్ని సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు. కావున అందరూ సందర్శించాలని వారు.కోరారు. కార్యక్రమంలో బొత్స -బుద్ధుడు. గూనాపు తవిటయ్య, రౌతు గణపతి రావు నాయుడు. తేగల మోహన్, సీర అనిల్ కుమార్. జి నీవర్తి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత

## వ్యాపారి పై కేసు నమోదు





రాజాం ఎల్లో సింగం

రాజాం టౌన్ లోని కాలెపువీధిలో రేషన్ బియ్యం ను అక్రమంగా నిల్వ ఉంచిన వ్యాపారి అప్పలరాజు ఇంటిపై విజిలెన్స్ అధికారులు గురువారం దాడి చేసారు. విజిలెన్స్ ఎస్ఐ రామారావు, సిఎస్టి అనంతకుమార్ ల ఆధ్వర్యంలో జరిగిన దాడిలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 8 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకుని, అప్పలరాజు పై 6 ఏ కేసు నమోదు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ బియ్యం అమ్మకం, కొనుగోలు చేసినా నేరమని అన్నారు.

# పలు మండలాల్లో విస్తృత తనిఖీలు చేసిన జేసీ

**-రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు**

**-విద్యార్థుల ఆరోగ్య భద్రత ప్రధానం**

**-వార్డెన్లకు, ఉపాధ్యాయులకు మార్గదర్శకాలు జారీ**

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
మన్యం జిల్లాలోని పార్వతీపురం, జియ్యమ్మవలస, గుమ్మలక్ష్మీపురం మండలాల్లో గల పలు గ్రామాలను జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి గురువారం పర్యటించి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ముందు గా పార్వతీపురం మండలం కోట వానివలస లో ఏర్పాటు చేసిన ధాన్యం కొ నుగోలు కేంద్రాన్ని సందర్శించి, సామాగ్రిని, రిజిస్టర్లను తనిఖీ చేసి కొనుగోలు ప్రక్రియను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రైతు లు వేచి ఉండ రాదని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియ సజావుగా జ రిగేలా చర్య లు తీసుకోవాలని జేసీ సిబ్బం దిని ఆదేశించారు.తదుపరి అడ్డాపుశిల వద్ద గల రైస్ మిల్లును సందర్శించి గోనె సంచుల ను పరిశీలించారు. రైతులకు అవసరమైన మేరకు గోనె సంచులను ఇవ్వాలని, చిరిగిన గోనె సంచులు సరఫరా చేయరాదని సూచించారు.అలాగే రైతులను ఇబ్బందులకు గురి చేయరాదని హితవు పలికారు. అనంతరం జియ్యమ్మవలస మండలంలోని రావాడలో ని హాత్ బజార్, ఆర్.ఆర్.బి.పురం లోని పి.హెచ్.సి, గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి పరిసరాలను, పరిశుభ్రతను తనిఖీ చేశారు. పీ.హెచ్.సీ లో రిజిస్టర్లను తనిఖీ చేసిన జేసీ రోగులకు మ రింత మెరుగైన వైద్య సేవలను అందించాల ని, విద్యార్థులు ఎటువంటి అనారోగ్యానికి గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టా లని ఆదేశించారు. అవసరమైన అన్నీ మం దులు అందుబాటులో ఉంచుకోవాలని తెలి పారు. అక్కడి నుంచి గుమ్మలక్ష్మీపురం మం డలం భద్రగిరిలోని సీహెచ్ సీలో గిరిజన సం క్షేమ బాలికల వసతి గృహం, బాలికల ఆశ్ర మ పాఠశాల, బాలికల వసతి జూనియర్ కళాశాలతో పాటు బాలుర వసతి జూనియ ర్ కళాశాల, గిరిజన సంక్షేమ బాలుర వసతి పాఠశాలలను జేసీ సందర్శించి పరిసరాల ను, తరగతి గదులను, మౌలిక వసతులను తనిఖీ చేశారు. మంచాలు, వంటగది, మరు గుదొడ్లను పరిశీలించి ఎల్లవేళలా పరిశుభ్రం గా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను క ల్పించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య భద్రత ప్రధానమని, విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్ష లు నిర్వహించాలని సూచించారు. ప్రతీ వి ద్యార్థికీ హెల్త్ రికార్డును నిర్వహించాలని, నాణ్యమైన ఆహారం, విద్యను అందించాల ని ఆదేశించారు.వ్యక్తిగత పరిశుభ్రత తప్పని సరి అని, యోగా, క్రీడల్లో విధిగా విద్యార్థు లు పాల్గొనేలా చూడాలని అన్నారు. ఎల్విన్ పేటలోని చౌకధరల దుకాణాన్ని తనిఖీ చేసి, రికార్డుల మేరకు స్టాకును పరిశీలించారు. వినియోగదారులకు సకాలంలో రేషన్ అందజేయాలని, స్మార్ట్ రేషన్ కార్డులతో పారదర్శకంగా సరుకుల పంపిణీ జరిగిందని అన్నారు. ఈ పర్యటనలో రెవిన్యూ అధికారులు, వైద్యులు, పౌర సరఫరాల అధికారు లు, వైద్య సిబ్బంది, వార్డెన్లు, ఉపాధ్యాయు లు తదితరులు పాల్గొన్నారు...
.





## 3 ఇంక్లైన్ గ్రామపంచాయతీలో మృతుల కుటుంబాల పరామర్శ

### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
కొత్తగూడెం : ఇటీవల కాలంలో వివిధ కారణాలతో మరణించిన మృతుల కుటుంబాలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పరామర్శించి సంతాపం తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం 3 ఇంక్లైన్ గ్రామ పంచాయతీకి చెందిన ఆర్ టీవీ రిపోర్టర్ సురేష్ తండ్రి కోడూరి బాబురావు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బాబురావు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అదే గ్రామానికి చెందిన సింగరేణి మాజీ ఉద్యోగి బొంతు సుధాకర్ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను సైతం పరామర్శించి సుధాకర్ మృతికి కారణాలు అడిగి తెలుసుకున్నారు.

## కర్నూల్ జిల్లా టీడీపీ అధ్యక్షులు పదవి కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప ఇవ్వాలి

### యం.డి. హాళ్లి సర్పంచ్ క్లస్టర్ ఇంచార్జ్ సుధాకర్

హొళగుంద ఎల్లో సింగం న్యూస్
కర్నూల్ జిల్లా టీడీపీ అధ్యక్షులు పదవి కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప ఇవ్వాలనీ యం.డి. హాళ్లి సర్పంచ్ క్లస్టర్ ఇంచార్జ్ సుధాకర్ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు , జాతీయ కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర అధ్యక్షులు పళ్ళ శ్రీనివాస్ యాదవ్ విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుండి పార్టీకి అన్ని విధాలుగా సేవ చేస్తూ సర్పంచ్ గా, ఎంపీపీ గా, జడ్పీటీసీ గా, మార్కెట్ యార్డ్ చైర్మన్ గా, జిల్లా ఉపాధ్యక్షుడు గా, రాష్ట్ర కార్యదర్శి గా, జిల్లా లోని బీసీ లలో బలమైన నాయకునిగా ప్రస్తుతం ఏపీ కురువ కార్పొరేషన్ చైర్మన్ గా సేవలాందిస్తున్న దేవెంద్రప్ప టీడీపీ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని వరు కోరారు కర్నూలు జిల్లాలోని కురువ కులస్థులు అత్యధికంగా ఉన్నారని జిల్లా లో 25 ఏళు ్లగా టీడీపీ ఎంపీ గా గెలవని సీట్ ను కురువ కులస్థులు అందరూ ఐక్యమాత్యం తో జిల్లాలో ఎమ్మెల్యే ల కన్న 40000 వేల మెజారిటీ ఓట్లతో ఎంపీ ని గెలిపించుకున్నామని సర్పంచ్ సుధాకర్ తెలిపారు పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీ అధిష్టానం ఎప్పటికి న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు





## తమ్మినేని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోండ్రు మురళిమోహన్



రాజాం ఎల్లో సింగం
మాజీ మంత్రి వర్యులు రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కోండ్రు మురళీమోహన్ సంతకవిటిమండలం కావలి గ్రామంలో ఇటీవల మరణించిన తమ్మినేని అమర్నాథ్ గారి నాన్న గమరణించారు వారి కుటుంబాన్ని గురువారము ఆయనపరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.తమ్మినేని తవిటి నాయుడు గారి నాన్న ఇటీవల కాలంలో మరణించారు వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే కోండ్రు మురళి మోహన్ పరామర్శించిప్రగాఢ సానుభూతి తెలియజేశారుఈ కార్యక్రమంలో రాజాం నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులుపాల్గొన్నారు.

## కల్యాణదుర్గం లో జరిగే భక్త కనకదాస జయంతిని జయప్రదం చేయండి

### యం.డి. హాళ్లి సర్పంచ్ సుధాకర్

ఎల్లో సింగం హొళగుంద నవంబరు 6
ఈనెల 8వ తేదీన కల్యాణ దుర్గ%శీ% లో జరిగే భక్త కనకదాస జయంతిని జయప్రదం చేయాలని యం.డి. హాళ్లి సర్పంచ్ సుధాకర్ అన్నారు ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ రాష్ట్ర కనకదాసు ల వారి జయంతిని పురస్కరించుకొని కల్యాణదుర్గంలో ముఖ్య అతిధులుగా తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బీసీ సంక్షేమ,చేనేత, జోలి శాఖ మంత్రివర్యులు సవితమ్మ కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు హిందూపురం ఎంపీ పార్థసారథి కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవెంద్రప్ప మంత్రులు, ఎంపీ లు, ఎమ్మెల్యే లు తదితరులు పాల్గొంటారని ఈ కార్యక్రమాన్ని గృహ కులస్తులంత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వాడు కోరారు కర్నూల్ జిల్లాలో ని కురువ, కురుబ, మాదశి కురువ, మాదారి కురువ కులస్థులు కలిసి ఈ కార్యక్రమాన్ని బయలుదేరి విజయవంతం చేయాలని యం.డి. హాళ్లి సర్పంచ్ సుధాకర్ పిలుపునిచ్చారు



## అనాధ వృద్ధ మహిళలకు నిత్యవసర సరుకులు పంపిణీ

ఎల్లో సింగం న్యూస్ హొళగుంద



అనాధ వృద్ధ మహిళలకు, వికలాంగులకు, స్వామి వివేకానంద ట్రస్ట్ ఆదోని, భారత్ యూత్ అసోసి యేషన్ హొళగుంద వారి ఆధ్వర్యంలో గత 46 నెలల నుండి నిత్యవసర సరుకులు అందజేయడం గ్రూప్ సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబమైన హొటల్ ఈరన్న,ఎర్రమ్మ దంపతులకు,మార్లమడికి గ్రామానికి చెందిన వృద్ధురాలు రాధమ్మ, అంద వికలాంగుడు అయినటువంటి మడ్డీ లక్ష్మన్న, హొళగుంద గ్రామానికి సేవలందిస్తున్నటువంటి గుర్క నిరుపేద కుటుంబాలకు ప్రతి నెల నిత్యవసర సరుకులను ప్రతి ఒక్కరి సహకారంతో అందజేయడం జరుగుతుందని గ్రూప్ సభ్యులు తెలిపారు గ్రామంలో తమకు సహాయ సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు

## ఇంజినీరింగ్ పనులను వేగవంతం చేయాలి

సీతంపేట నవంబర్ 6(ఎల్లో సింగం)
ఐటిడిఎ ద్వారా చేపడుతున్న ఇంజినీరింగ్ పనులను వేగవంతంగాపూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పిఒ పవార్ స్వప్నిల్ జగన్నాధ్ అన్నారు.గురువారంగిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ అధికారులతోసమీక్షాసమావేశంనిర్వహించారు.



ఈసందర్భంగాఆయనమాట్లాడుతూఇంజినీరింగ్పనుల్లో నాణ్యత లోపించకూడదన్నారు. అదే విధంగా పనులను వేగవంతంచేసి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పూర్తయిన పనులకు బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మల్టీ పర్పస్సెంటర్ భవనాలనుపూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో ఇఇ రమాదేవి, పిఆర్డిఇ లోకనాథం, ఇతర డిఇలు నాగభూషణం, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

# అపురూప అద్వితీయం.. కార్తీక దీపోత్సవం

- శంఖనాదాలు, భక్తుల హరనాదాలతో ప్రతిధ్వనించిన వి ఆర్ సి మైదానం.
- ఆకాశదీప ప్రజ్వలనలో వేలాదిగా పాల్గొన్న భక్త జనం.
- భక్తి ప్రవృత్తులతో మహిళల కార్తీక దీపారాధన.
- భక్తులను అలరించిన శంఖనాదం.
- శ్రీ రామానంద భారతి స్వాముల వారిచే లింగోద్భవం.





విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్న కార్తిక మాస లక్షద్వీపోత్సవ కార్యక్రమంలోఆకాశదీప ప్రజ్వలనతో తొలి ఘట్టం ప్రారంభమైంది. శంఖనాధాల మధ్య, భక్తుల హరిహర నామ స్మరణల మధ్య ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి దంపతులు, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గార్ల సమక్షంలో శ్రీ రామానంద భారతి స్వాముల వారిచే లింగోద్భవం కార్యక్రమం కన్నులపండగగా సాగింది. వేలాదిగా తరలివచ్చిన భక్త జనం ఆకాశ దీపాన్ని ప్రత్యక్షంగా వీక్షించి తరించారు. శ్రీ పండరీనాధ స్వామివార్ల ఆలయాన్ని ప్రారంభించిన అనంతరం శ్రీ నాగేశ్వర జ్యోతిర్లింగానికి అభిషేకం చేశారు. అనంతరం భక్తులు వేలాదిగా ఏర్పాటు చేసిన కార్తీక దీపాలను వెలిగించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, శ్రీశైలం ఆలయ పాలకమండలి ప్రత్యేక ఆహ్వానితులు వేమిరెడ్డి కోటారెడ్డి, రూరల్ ఎమ్మెల్యే సతీమణి కోటంరెడ్డి సుజాతమ్మ, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మణ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గౌరిమాతకు విశేష పూజాలు

### సాయంత్రం మహిళలతో కిటకిటలాడిన ఆలయాలు





ఎల్లో సింగం న్యూస్ హొళగుంద నవంబర్ 6

మండల కేంద్రంలోనీ గురువారం పెద్ద గౌరమ్మ పండుగ అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.ప్రధానంగా ఈ పండుగ మహిళల ప్రాధాన్యతను సంతరించుకోవడంతో మహిళలను మెట్టినింటి నుంచి పుట్టింటికి పీల్చుకువచ్చి పిల్ల పాపలతో పండుగను సంతోషంగా జరుపుతున్నారు. ఉదయం నుంచి మహిళలు వివిధ ఆలయాల్లో కొలువైన అమ్మవారికి కుంకుమార్చన, ఆకుపూజ, పెద్ద ఎత్తున పూలమాలలతో అమ్మవారిని అలంకరించారు.మరియు పిల్లపాపలతో కలిసి ఆలయాలకు వెళ్ళి గౌరి మాతకు నోములు,పిండి వంటలను నైవేద్యంగా సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు.అదేవిధంగా సాయంత్రం మహిళలు, చిన్నారులు కలిసి కట్టుగా కళశాలు,చక్కెర హారతులు చేత పట్టుకొని గౌరమ్మకు హారతి సమర్పించారు.దింతో ఆలయాలు మహిళలతో కిటకిటలాడాయి.పండుగ సందర్భంగా మండలంలో పూలు,చక్కెర హారతుల కొనుగోలు కోసం అంగడ్ల వద్ద ప్రజలు బారులు తీరారు.మరియు హొళగుంద బస్టాండ్ గౌరమ్మ పండుగ సందర్భంగా రెండు రోజుల నుంచి ప్రజలతో కిటకిటలాడింది.అలాగే యువకులు ఉల్లాసంగా,ఉత్సాహంగా ఆలయాల వద్ద టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.మరియు రాత్రి అమ్మవారి విగ్రహ మూర్తిని చిన్నారులు,పెద్దలు కలిసికట్టుగా టపాసులు కాలుస్తూ భజన,డ్రమ్స్,మేళతాళతో వెళ్ళి నిమార్జనం చేశారు.ముఖ్యంగా నేడు మండల వ్యాప్తంగా కొంతెమ్మ పండుగ ఘనంగా జరగనుంది.చుట్టూ పక్కల గ్రామలైన సులువాయి,ఎల్లర్తి, వందవాగలి,˜ వాబ్బటం ,గెజ్జెహళ్లి,మర్లమాడికి,చిన్నహ్యాట,కొగిలతోట తదితర గ్రామాలో కూడా పెద్ద గౌరమ్మ పండుగను వైభవంగా నిర్వహించారు.

## అభ్యసన స్థాయిని పెంచేలా విద్యా ప్రగతి



సీతంపేట నవంబర్ 6(ఎల్లో సింగం)

సీతంపేట ఐటిడిఎపరిధిలోని గిరిజన ఆశ్రమపాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నవిద్యార్థులలో కనీస అభ్యసనస్థాయిని మెరుగు పరిచే విధంగావిద్యా ప్రగతి ఉండాలని ఐటిడిఎప్రాజెక్ట్ ఆఫీసర్ పవార్ స్వప్నజగన్నాథ్ అన్నారు. విద్యాప్రగతిఅనే నూతన కార్యక్రమాన్నిసీతంపేట బాలికల ఆశ్రమ ఉన్నతపాఠశాలలో ఆయన గురువారం ప్రారంభించారుఈ సందర్భంగా మూడో తేదీన ఐటిడిఎపాఠశాలలన్నింట్లో బేస్ లైన్ టెస్ట్ నిర్వహించామనితెలిపారు. విద్యార్థుల స్థాయిని ఎల్1, ఎల్2, ఎల్3,ఎల్గా తెలుగు, ఇంగ్లీష్, హిందీ, లెక్కలవిభాగంలో పరీక్ష నిర్వహించి విద్యార్థులనువర్గీకరించామనీ తెలిపారు. ఎల్1 నుంచి ఎల్4లోనికి తీసుకురావడానికి 50 రోజుల క్యాలెండర్విడుదల చేసామని తెలిపారు. అక్షరాల నుంచిపదాలు పదాల నుండి వాక్యాలు వాక్యాల నుండివ్యాసంగా చదవడానికి రాయడానికి విద్యార్థులనుఅభివృద్ధి పథంలో నడిపించడానికి ఈ కార్యక్రమంఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులుసమర్థవంతమైన పాత్ర వహించి విద్యార్థులనుతీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీఇఒ జి.రామ్ మోహన్రావు, ప్రధానోపాధ్యాయులువసంతలక్ష్మి, వసతి గృహ అధికారి పాలక అమల,సిఎంఒ చిరంజీవులు, ఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

విజయవాడ, ఎల్లో సింగం

ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ గురువారం విజయవాడ, రామవరప్పాడులో రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ దుకాణం ద్వారా కార్డుదారులకు అందుతున్న సేవలు, సరుకులకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం రామవరప్పాడులో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కేంద్రం ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పౌష్టిక ఆహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు సకాలంలో నాణ్యమైన సరుకులు అందించడం జరుగుతుందన్నారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతున్నట్లు వివరించారు.

## భారత రాష్ట్రపతి తిరుమల పర్యటన ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో సమీక్ష



తిరుమల :ఎల్లో సింగం

భారత దేశ గౌరవ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము నవంబరు 21వ తేదీన తిరుమలలోని శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు.తమ రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ముందుగా నవంబరు 20న తిరుచానూరులో శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుని అనంతరం తిరుమలకు చేరుకుంటారు.ఆలయ సంప్రదాయం ప్రకారం నవంబరు 21న రాష్ట్రపతి ముందుగా శ్రీ వరాహస్వామి ఆలయాన్ని, తరువాత శ్రీవెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని దర్శించుకోనున్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్రపతి పర్యటన నిమిత్తం కావాల్సిన అన్ని ఏర్పాట్లపై గురువారం తిరుమలలోని శ్రీ పద్మావతి విశ్రాంతి భవనం సమావేశ మందిరంలో టిటిడి అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయనతో పాటు సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.రాష్ట్రపతి రెండు రోజుల పర్యటనను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి లోపం లేకుండా, పూర్తిస్థాయిలో, సమగ్ర ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు ఈవో సూచించారు.ఈ సమావేశంలో ఎస్వీబీసీ సీఈఓ ఫణికుమార్ నాయుడు, సిఈ సత్యనారాయణ, అదనపు ఎస్పీ రామకృష్ణ, తదితర అధికారులు పాల్గొన్నారు.

## అన్నదానం అనేది అన్ని దానాల్లో కల్లా శ్రేష్టం

గుంటూరు, ఎల్లో సింగం

అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నదానం అనేది అన్ని దానాల్లో కల్లా శ్రేష్ఠమని ప్రముఖ విద్యావేత్త, గుంటూరు వాస్తవ్యులు ప్రస్తుత అమెరికన్ పౌరసత్వం కలిగిన వెంకట్ ఇక్కుర్తి ఐ.వి.యల్.యన్ శర్మ తెలిపారు. గురువారం మధ్యాన్నం ఆయన నగరంలోని అమరావతి రోడ్డులోని ఐ.డి హాస్పిటల్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ని సందర్శించి భోజనం చేసారు.అమరావతి రోడ్డులోని ఐ.డి హాస్పిటల్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ని సందర్శించి భోజనం చేసారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని పేద ప్రజలను ద్రుష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం అన్నా క్యాంటీన్ లను ఏర్పాటు చేయడం పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, అన్నదానం అనేది అన్ని దానాల్లో కల్లా శ్రేష్ఠమని చెబుతూ, ఈ బృహత్ కార్యక్రమాన్ని అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వానికి , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి అభినందనలు తెలియజేసారు. రాష్ట్రంలో కొత్తగా వచ్చినటువంటి బిక్షాటనను నిషేదించటం వలన, వాళ్ళు అందరు చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకొని, అన్నా క్యాంటీన్ల ద్వార వాళ్ళ జీవన ప్రమాణాలను పెంచుకోవాలని ఆయన హితవు పలికారు. టి.టి.డిలో ఉన్న అన్నదాన పథకంల, దాతలు మరియు యన్.ఆర్.ఐ లు ఈ పథకానికి కూడా చేయుతనివాలని, దానికి తన వంతు కృషి గా అమెరికాలోని యన్.ఆర్.ఐ స్నేహితుల తో మాట్లాడుతాను అని హామీ ఇచ్చారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్

## నిమ్మల రాజేంద్ర ప్రమాణ స్వీకార మహోత్సవం





పెద్దాపురం ఎల్లో సింగం

వీరులపాడు మండలం పెద్దాపురం గ్రామంలో గురువారం నాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా నిమ్మల రాజేంద్ర ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ శ్రీ నెట్టెం రఘురాం గారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు, కూటమినేతలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు నిమ్మల రాజేంద్రను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల పక్షాన సమర్థవంతంగా, నిబద్ధతతో పనిచేయాలని ఆయనకు సూచించారు. కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం గారు మాట్లాడుతూ ం "కూటమి ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తోంది. అభివృద్ధి మరియు సంక్షేమం అనే రెండు కళ్ళుగా కూటమి పాలన ముందుకు సాగుతోంది. అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోంది" అని పేర్కొన్నారు. తదుపరి ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ ం "కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీలో గుర్తింపు ఉంటుంది. నిమ్మల రాజేంద్ర 2019%–%24 మధ్య వైసీపీ అరాచక పాలనలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. గ్రామంలో 44 ఓట్లు అప్పటి పాలకులు అధికారం అడ్డుపెట్టి తొలగించిన రాజేంద్ర న్యాయస్థానాలను ఆశ్రయించి ధైర్యంగా న్యాయపోరాటం చేసి తిరిగి ఆ ఓట్లను రాబట్టారని" గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య గారు పెద్దాపురం గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ, ఎనర్జీ ఎస్ నిధుల కింద వేసిన సిమెంట్ రోడ్లు, రైతుల ప్రయోజనార్థం మంజూరైన గోకులం షెడ్లు, అలాగే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన విషయాలను ప్రజలకు వివరించారు. గ్రామాభివృద్ధి, రైతు సంక్షేమం, ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆమె తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలతో అభివృద్ధి కొనసాగుతుందని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమినేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు, మహిళా సంఘ సభ్యులు మరియు పెద్దాపురం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్టుకు పాల్పడిన నలుగురు నిందితులు అరెస్టు

## జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:–

విజయనగరం జిల్లా బొబ్బిలి పోలీస్ స్టేషను పరిధిలో సైబరు మోసంకు గురైన కేసులో నేరంకు పాల్పడిన నలుగురు ప్రధాన నిందితులను గురువారం బొబ్బిలి పోలీసులు అరెస్టు చేసినట్లుగా గజపతినగరం పోలీసు స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ బొబ్బిలి పట్టణానికి చెందిన చింత రమణ ప్రభుత్వ ఉపాధ్యాయుడు గత సెప్టెంబర్ 15 న సీబీ ఐ నుండి మాట్లాడతున్నామని సైబరు నేర గాళ్ళు ఆన్ లైన్ లో వాట్సాప్ కాల్ చేసి, మానవ అక్రమ రవాణకు పాల్పడినట్లు తెలి పారు,ఆధార్ కార్డును దుర్వినియోగం చేసి నందుకుగాను కేసు నమోదైనట్లు, డిజిటల్ అరెస్టు చేస్తున్నట్లుగా బెదిరింపులకు పాల్ప డి, దఫదఫాలుగా రూ.22 లక్షల,18 వేలు ను కాజేసినట్లుగా బొబ్బిలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బొబ్బిలి పోలీసులు అక్టోబర్ 9 న కేసు నమోదు చేసి దర్యాప్తు చేసారని జిల్లా ఎస్పీ ఎ ఆర్ దామోదర్ తెలిపారు. ఈ కేసులో సైబర్ మోసంకు పాల్పడినట్లుగా చెన్నైకు చెందిన (ఎ–1) సునీల్ సుతార్ (23 సం.లు) (ఎ–2) సతీష్ (19 సం.లు) (ఎ–3) రాజేష్ పాల్ (26 సం. లు) (ఎ–4) డి.మహ్మద్ ఇర్ఫాన్ (21 సం. లు) అనే నలుగురు నిందితలను అరెస్టు చేసినట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. ఈ కేసులో అరెస్టు చేసిన నలు గురు నిందితులు మరో ప్రధాన నిందితుడు అయిన రాజస్థాన్ కు చెందిన వినోద్ చౌద రితో కలసి బెదిరింపులకు పాల్పడినట్లుగా విచారణలో వెల్లడి అయ్యిందన్నారు. ప్రస్తు తం పరారీలో ఉన్న వినోద్ చౌదరి ని అరెస్టు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, అతడిని కూడా త్వరలో అరెస్టు చేస్తామన్నా రు. ఈకేసులో ఫిర్యాది పోగొట్టుకున్న నగదు నిందితులకు చెందిన వివిధ బ్యాంకు ఖాతా లకు బదిలీ అయినట్లుగా గుర్తించామన్నా రు, ఈ నగదును ఫ్రీజ్ చేస్తున్నామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాల న్నారు. సైబర్ నేరగాళ్ళు ఫోనులు చేసిమనం పంపిన ఒక పార్సిల్ లో మాదక ద్రవ్యా లున్నాయని, బయట ప్రాంతాల్లో చదువుకుంటున్న లేదా ఉద్యోగాలు చేస్తున్న పిల్లలు క్రిమినల్ కేసుల్లో ఇరుక్కున్నారని, పెద్ద మొత్తంలో లాటరీ గెలుచుకున్నామని,డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరింపులకు పాల్పడతారని అన్నారు, సీబీఐ లేదా పోలీ సు అధికారులు,న్యాయమూర్తుల వేషాల్లో ఆన్ లైన్ లో ను వీడియో కాల్స్ చేసి, చివర కు మనకు సహాయపడుతున్నట్లుగా



నమ్మిం చి పెద్ద మొత్తంలో నగదును వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయించుకుంటారన్నారు. ఈ కేసులో రూ.22,00,000 లను ఫ్రీజ్ చేశామన్నారు. ఇటువంటి నేరస్థులు ఎవరికైనా ఫోను చేసినట్లయితే వెంటనే సమాచా రాన్ని స్థానిక పోలీసులకు లేదా 1930కు అందించాలని ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేసారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసిన బొబ్బిలి డీఎస్పీ జి.భవ్యరెడ్డి, బొబ్బి లి సిఐ కటకం.సతీష్ కుమార్ మరియు ఇ తర పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అభినందించారు.

# రాయల చెరువుకు గండి పడి ముంపుకు గురైన ప్రాంతాలను

## ఎం ఎల్ ఎ తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్

**.-వెంటనే సహాయక చర్యలు చేపట్టాలి**

**-గ్రామ ప్రజలు ఆందోళన చెందవద్దు**

**-అన్ని విధాలుగా గ్రామ ప్రజలకు అండగా నిలిచి ఆదుకుంటాం జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

కేవిబీ పురం, ఎల్లో సింగం

కె వి బి పురం మండలం పాతపాలెం వద్ద గల ఓలూరు రాయల చెరువుకు గండి పడి ముంపుకు గురైన ప్రాంతాలను సత్యవేడు ఎం ఎల్ ఎ ఆదిమూలంతో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ పరిశీలించారు.

గురువారం సత్యవేడు నియోజకవర్గంలోని కేవీబీపురం మండలం ఓలూరు రాయల చెరువు తెగిపోవడంతో పరిసర గ్రామాలైన కలత్తూరు హరిజనవాడ, పాతపాలెం గ్రామాలను సత్యవేడు ఎం ఎల్ ఎ ఆదిమూలం, శ్రీకాళహస్తి ఆర్ డి ఓ. భాను ప్రకాష్ రెడ్డి, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీ శాఖ అధికారులు, గ్రామ ప్రజలతో కలిసి పర్యటించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పాతపాలెం వద్ద గల ఓలూరు రాయల చెరువుకు గండి పడి ముంపుకు గురికావడం చాలా బాదాకరమన్నారు. అయితే గ్రామంలో చాలా వరకు పశువులు వరదలో కొట్టుకుపోయి చనిపోవడం జరిగిందన్నారు. ముంపు వల్ల ఇల్లు పడిపోయిన వారికి హౌసింగ్ పథకం కింద ఇల్లు నిర్మించడం జరుగుతుందని, పశువులను కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో తాత్కాలిక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందేలా చూడాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

నీటిమునిగిన ప్రాంతాల్లో పరిశుభ్రత చర్యలు తీసుకుని అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని సంబందిత అధికారులను ఆదేశించారు.



ఇక్కడిపరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# లండన్ వేదికగా ఏపీ పర్యాటకానికి గ్లోబల్ గుర్తింపు

## - సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

- వరల్డ్ ట్రావెల్ మార్కెట్‌లో ఏపీ స్టాల్‌కు అంతర్జాతీయ ఆకర్షణ
- మూడో రోజు పర్యటనలో భాగంగా అంతర్జాతీయ టూర్ ఆపరేటర్లతో చర్చలు, కొత్త భాగస్వామ్యాలకు మార్గం
- సౌదీ అరేబియాలో జరగనున్న అరేబియన్ ట్రావెల్ మార్కెట్‌కు ఆహ్వానం
- విశాఖలో భాగస్వామ్య సదస్సుకు ఇన్వెస్టర్లను ఆహ్వానించిన మంత్రి
- లండన్ హైకమిషన్ హోస్టెడ్ హైటీ కార్యక్రమంలో పెట్టుబడుల పిలుపు
- భవిష్యత్తు దిశగా పర్యాటక రంగానికి బలమైన బాట వేసిన లండన్ పర్యటన





**అమరావతి, నవంబర్ 6(ఎల్లో సింగం):** దక్షిణ భారతదేశ పర్యాటకానికి ఏపీ ముఖ ద్వారమని మంత్రి కందుల దుర్గేష్ లండన్ వేదికగా తెలిపారు. మూడో రోజు లండన్ పర్యటనలో భాగంగా వరల్డ్ ట్రావెల్ మార్కెట్ -2025 ప్రదర్శనలో ఏర్పాటు చేసిన ఇతర రాష్ట్రాల,దేశాల స్టాల్స్‌ను, టూరిజం బోర్డులను మంత్రి కందుల దుర్గేష్ పరిశీలించారు. అదే విధంగా ఉమ్మడి మార్కెటింగ్ ప్రచారం కోసం వివిధ దేశాల, రాష్ట్రాల టూరిజం అధికారులతో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఇతర దేశాల, రాష్ట్రాల్లో పర్యాటక అభివృద్ధికి అనుసరిస్తున్న విధానాలు, అభివృద్ధి ప్రణాళికపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా సౌదీ, రియాద్, మాల్దీవులు, కొలంబియా, శ్రీలంక, వియత్నాం, ఆస్ట్రియా, థాయిలాండ్,జర్మనీ, సింగపూర్, ఇటలీ, స్వీడన్, పోలాండ్, టర్కీ దేశాల టూరిజం రంగంలో అవలంబిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా దేశాల ప్రతినిధులతో భేటీ అయి సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం వచ్చే ఏడాది సౌదీలో నిర్వహించనున్న అరేబియన్ ట్రావెల్ మార్కెట్ కు హాజరుకావాలని ఆ దేశ ప్రతినిధులు మంత్రి దుర్గేష్ ను ఆహ్వానించారు.

డబ్ల్యూటీఎం ప్రదర్శన వేదికగా అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలతో పరిచయాలు ఏర్పరుచుకోవడంతో పాటు రాష్ట్ర పర్యాటక వాణిని మంత్రి దుర్గేష్ వినిపించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక ప్రాంతాలపై పలు దేశాల టూర్ ఆపరేటర్లు, ట్రావెలర్లు ఆసక్తి కనబరిచారు. ఏపీ పర్యాటక ప్రాంతాల విశిష్టత, భౌగోళిక సమాచారాన్ని ఆయా సంస్థల ప్రతినిధులు తీసుకున్నారు. ఈ క్రమంలో మంత్రి దుర్గేష్ ఏపీ పర్యాటకానికి విస్తృత ప్రచారం కల్పించారు. అంతేగాక రాష్ట్రంలోని పర్యాటక, చారిత్రక, వారసత్వ సంపదకు ప్రతీకగా నిలిచిన ప్రదేశాల వైపు పర్యాటకులను ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని, డిజిటల్ మాధ్యమాల్లో పర్యాటక ప్రాంతాలకు ప్రచారం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ప్రత్యేకతలపై వేర్వేరుగా రూపొందించిన వీడియోలను చూపించారు. అదే విధంగా టూరిజం ప్రాంతాలపై రూపొందించిన బుక్ లెట్ ను అందించారు. నూతన పర్యాటక పాలసీ పత్రాలను అందజేశారు. రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలను అక్కడికి వచ్చిన మైస్, కార్పొరేట్, ట్రావెల్, టెక్నాలజీ రంగాల జాతీయ, అంతర్జాతీయ ఆపరేటర్లకు వివరించారు. ఈ సందర్భంగా నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని ఇన్వెస్టర్లకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

కార్యక్రమం అనంతరం ఇండియన్ హైకమిషన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన హైటీ కార్యక్రమానికి హైకమిషనర్ హెచ్.ఈ. విక్రమ్ కె.దొరైస్వామి తో కలిసి మంత్రి దుర్గేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర సహకారంతో ఏపీ పర్యాటక రంగం వృద్ధిని, టూరిజం సెక్టార్ లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించి పెట్టుబడులను ఆహ్వానించారు. లండన్ లో ఏర్పాటు చేసిన అతిథ్యంపై అభిప్రాయం తెలిపారు.


---

భారత మాతకు వందనం..

## 150 ఏళ్ల 'వందేమాతరం'కి జయహో!

### - దేశభక్తి గీతానికి మంత్రి అచ్చెన్నాయుడు నివాళి

**శ్రీకాకుళం, నవంబర్ 7(ఎల్లో సింగం):**




*వందేమాతరం 150 ఏళ్ల సంస్మరణోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయులు రచించిన వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణనిచ్చిన అగ్నిగీతమని, దేశభక్తిని, ఏకత్వాన్ని, త్యాగస్ఫూర్తిని ప్రతిబింబించే మహత్తర గీతమని మంత్రి పేర్కొన్నారు. మనకు స్వాతంత్ర్యం తెచ్చిన వీర వీరుల త్యాగాలను స్మరించుకోవడానికి, ఈ గీతం యొక్క పవిత్రతను మరింతగా పూజించడానికి ఈ 150 ఏళ్ల సంస్మరణోత్సవం ఎంతో ప్రాధాన్యత కలిగినదని ఆయన అన్నారు.*

*భారత మాతకు వందనం చేసే ఈ గీతం దేశ నిర్మాణంలో ప్రతి భారతీయుడికి కొత్త స్ఫూర్తి నింపాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. "వందే మాతరం అనేది కేవలం ఒక నినాదం కాదు, మన భారతీయుల అస్మిత, అభిమానం, ఔన్నత్యానికి ప్రతీక" అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈ చారిత్రాత్మక సందర్భం దేశ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొంటూ, వందేమాతరం గీతం భారతీయుల హృదయాల్లో ఎల్లప్పుడూ దేశభక్తి జ్యోతి వెలిగిస్తుందని మంత్రి ఆకాంక్షించారు.*

---

## విధులకు డుమ్మా కొట్టి.. విన్యాసాలు విందు భోజనాలు

### - వైద్య సిబ్బంది అతిసార రోగులపట్ల కనికరం చూపని వైనం

**బొబ్బిలి ఎల్లో సింగం బ్యూరో:-**

ఇటీవల 4,5 పంచాయతీల్లో 10 మంది కొద్ది రోజులుగా అతిసారం వ్యాధి బారిన పడి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో వైద్యులు అప్రమత్తంగా ఉండి వ్యాధి ప్రబల కుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసి ఉన్న ప్పటికీ బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో గల రామభద్రపురం మండలంలో స్థానిక పీహెచ్ సీ సిబ్బంది విధులకు దుమ్మా కొట్టి మామి డితోటలో విందు భోజనాలు కమ్మగా ఆరగి స్తూ ఆ బోజనాలు అరిగేదాక చిందులు వేస్తూ విన్యాసాలు ప్రదర్శించడం ఇక్కడ వైరల్ అయ్యింది. వైద్యురాలు జి. లక్ష్మి తో పాటు ఏఎన్ఎంలు,ఇతర సిబ్బంది చిందులు వే స్తూ ఆనంద డోలికల్లో మునిగి తేలారు. ఈ వైరల్ విషయాన్ని వైద్యురాలు లక్ష్మి ని వివ రణ కోరగా మధ్యాహ్నం వరకు విధులు నిర్వహించామని స్టాఫ్ శుభకార్యం యొక్క విందుకు ఆసుపత్రికి దగ్గరలో ఉన్న మామి డి తోటలో విందు ఆరగించేందుకు వెళ్ళా మని చెప్పారు. అయితే ఇలా చిందులు కూడా వేశారు కదా అనే ప్రశ్నకు మాత్రం జవాబు ఇవ్వలేదు. తిన్న వెంటనే మరలా విధుల్లో చేరామని చెప్పారు. అలాగే ఆది వారం కూడా విధులు నిర్వహిస్తున్నామని మేము అత్యవసర విధుల్లో సెలవుల్లో కూ డా విధులు నిర్వహిస్తున్నామని ఇలా ఆట విడుపుగా సిబ్బందితో కలిసి తినడం తప్పు కాదు కదా అని ప్రశ్నించారు. మండలంలో అతిసార వ్యాది ఉదృతంగా ఉంది కదా అనగా మా పీ హెచ్ సీ పరిధి కాదు ఆ గ్రామాలన్నీ ఆరికతోట పరిధిలో ఉన్నాయని చెప్పారు. ఇదే విషయాన్ని సీపీఎం మండల కార్య దర్శి బలస శ్రీనివాసరావు స్వయంగా చూసి ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. ఎంతో పవిత్రంగా రోగులకు వైద్యసేవలు అందించా ల్సిన వైద్య సిబ్బంది బరితెగించి నృత్యాలు చేయడంపై మండి పడ్డారు. ఒకవైపు అతిసా ర వ్యాధి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ మా పరిధికి ఈ వ్యాధి సోకలేదని ధీమా వ్యక్తం చేయడం ఎంతవరకు సబబు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాటి సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని లేకుంటే తమ పార్టీ తరుపున ప్రజల పక్షాన నిలదీస్తామని హెచ్చరించారు.

